17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

మంగళవారం | 16 ఏప్రిల్ 2024 | పేజీలు 14

# రోడ్ షోలో మెట్టు గోవిందరెడ్డి

**అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం**



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్టి మండలం 75, వీరాపురం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అనంతపురం రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ మెట్టు గోవిందరెడ్డిని పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ పలకరిస్తూ, ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. గడప దగ్గరకు సంక్షేమ పాలన అందాలి అంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, చేసుకోవాలని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలను అందించి అభ్యర్థించారు. ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని, అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నను రాబోయే ఎన్నికలలో మళ్ళీ గెలిపించాలని స్థానిక ప్రజలను మెట్టు గోవింద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, కాంట్రాక్టర్స్ కొత్తపల్లి క్లాస్ వన్ సత్తిరెడ్డి , నేత్రపల్లి కాంతారెడ్డి, సర్పంచ్ రమేష్, బెలోడు సర్పంచ్ కోట్ల రమేష్ రెడ్డి, తాలకేర వీరభద్ర రెడ్డి, ఎంపీపీ భవాని బేలోడు రామాంజనేయులు, రాజు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



వైసీపీలో నుంచి

# టిడిపిలోకి వలస

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గాండ్లపాడు నారాయణస్వామి, రామంజి, బాల రంగ, కమ్మగిరి స్వామి, మద్దిలేటి, కృష్ణ, శివరాం మరికొంతమంది వైసిపిని వీడి సోమవారం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జెసిఅస్మిత్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా జేసీ అస్మిత్ రెడ్డి కార్యకర్తలకు టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలకు చేరిన అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ జెసి అస్మిత్ రెడ్డి గెలుపు కోసం తమ సాయశక్తులకు మేరకు కృషి చేస్తామని సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

**పెద్దవడుగూరు మండలంలో 22 కుటుంబాలు టిడిపిలోకి చేరిక**

పెద్దవడుగూరు మండల పరిధిలోని క్రిష్టపాడు గ్రామంలో వైసీపీని వీడి 22 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్మిత్ రెడ్డి గెలుపు లక్ష్యంగా సాయశక్తుల మేరకు కృషి చేస్తామని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాసులు, వెంకట్ నారాయణ, రాజశేఖర్ రెడ్డి, మునిస్వామి, ఆది, సుధాకర్, వెంకటేష్ వీరితో పాటు మరికొంతమంది పాల్గొన్నారు.

**బీసీల పక్షపాతి**

## పరిటాల కుటుంబం

జయహెూ బీసీ సభలో మాజీ మంత్రి పరిటాల సునీత

04

మీ కుటుంబంలో ఒకడిగా చేర్చుకున్నందుకు

# రుణపడి ఉంటా

**ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని**

- వాల్మీకులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ
- వాల్మీకుల గొంతు కోసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి - మాజీ మంత్రి, పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు
- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు తెలిపిన వాల్మీకి సోదరులు



02 పేజీలో

**శెట్టూరు, మేజర్ న్యూస్ :**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద వాల్మీకి సోదరుల ఆత్మీయ సమావేశానికి వేలాదిగా తరలివచ్చిన వాల్మీకి సోదర సోదరీమణులు.. ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథులుగా కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, మాజీ మంత్రి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ గారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు

**బాలకృష్ణ వ్యాఖ్యలు అవగాహన రాహిత్యానికి నిదర్శనం**

- రాసిచ్చిన స్క్రిప్టు చదవడమే ఆయన పని
- పక్కనున్న వాళ్లకు కూడా అవగాహన అంతంత మాత్రమే..
- సినిమాల్లో లాగే రాజకీయాల్లోనూ బాలకృష్ణ నటిస్తున్నారు
- వైసీపీ అధికారంలోకి వచ్చాకే ప్లై ఓవర్, ఫోర్‌వే నిర్మాణం
- సీఎం జగన్ చొరవ, కేంద్ర సహకారంతో పనులు మంజూరు
- రికార్డు స్థాయిలో 18 నెలల్లోనే బ్రిడ్జి పనులు పూర్తి చేశాం

మేము చేసిన

# అభివృద్ధి ప్రజలకు తెలుసు



- ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయం
- భవిష్యత్‌లోనూ అనంతపురాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

04 పేజీలో



**జగనన్న సంక్షేమం..**

# ప్రతి ఒక్కరికి లబ్ధి

**వైయస్సార్సీపి గెలుపే లక్ష్యంగా ఫయాజ్ బాష ప్రచారం**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** జగనన్న సంక్షేమం ప్రతి ఒక్కరికి లబ్ధి అంటూ వైఎస్ఆర్సిపి గెలుపే లక్ష్యంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు, ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హిరాపురం ఫయాజ్ భాష సోమవారం 2,3 వార్డులలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ శంకర్ నారాయణ ల ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఫయాజ్ భాషా ప్రజలకు పిలుపునిచ్చారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవక్ బోర్డు చైర్మన్ షాషావలి,ఉపాధ్యక్షులు షెక్షావలి, కౌన్సిలర్ వలి, జునైద్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



సంక్షేమ పాలనను

# మరోసారి ఆశీర్వదించండి

- కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్
- ప్రచార కార్యక్రమంలో బ్రహ్మరథం పడుతున్న గ్రామాల వాసులు

**తలుపుల, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఐదేళ్లుగా సంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని. మరో సారి అవకాశం కల్పించి సంక్షేమ పాలన తెచ్చుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్ అహ్మద్ తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ ముగ్గుల అహ్మద్ బట్రేపల్లి, లక్క సముద్రం, కుర్లి పంచాయతీలలో ప్రచార కార్యక్రమాన్ని కొనసా గించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బాల్ కు పల్లెల మహిళలు హారతులు పడుతూ.. నాయకులు పూలమా లలతో ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతు న్నారు. ఇందు లో భాగంగా గ్రామాలలోని

మిగతా 2లో

**ఈవీఎం స్ట్రాంగ్ రూముల**

# భద్రత పటిష్టంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:**

ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులకు సూచించారు. సోమవారం పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన, హిందూపురం పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయపు వెనుక భాగములో ఉన్న వ్యవసాయ గోడౌన్ లో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అరుణ బాబు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డిఓ భాగ్యరేఖ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రత అత్యంత పటిష్టంగా పగడ్బందీగా ఉండాలని, ఎటువంటి లోపాలు ఉండకూడదన్నారు. స్ట్రాంగ్ రూములకు ఎక్కువ ద్వారాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ ప్రాంతం లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాలలో 1571 పోలింగ్ కేంద్రాలలో ,1909 బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ 1909, వివి ప్యాట్ లు ఆయా నియోజకవర్గాలకు పంపించడం జరిగిందని తెలిపారు. 156- ఎస్సీ మడకశిర నియోజకవర్గానికి 241పోలింగ్ కేంద్రాలకు 291 బ్యాలెట్ యూనిట్లు, 291 కంట్రోల్ యూనిట్ లు, 396 వివి ప్యాట్ లు,157 - హిందూపురం నియోజకవర్గానికి

మిగతా 2లో

## చెల్లి కోసం అక్క ప్రచారం



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కల్లూరు పంచాయతీ లోని ఎగురుపల్లి గ్రామంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బండారు శ్రావణిశ్రీ సోదరి బండారు కిన్నెర శ్రీ ప్రచారం చేయడం జరిగింది ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం జరిగింది తెలుగుదేశం అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించ వలెనని అభ్యర్థించారు. ఇందులో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ స్వగృహం నందు గుంతకల్లు టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్‌ను మరియు శ్రీనాథ్ గౌడ్‌ని, హరినాథ్ గౌడ్‌ను, పవన్ గౌడ్ లను వారి కుటుంబ సభ్యులను, టీడీపీ శ్రేణులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ గుంతకల్లు, గుత్తి, పామిడి క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు టీడీపీ నాయకులు తదితరులను పరిచయం చేయడం జరిగింది. పార్టీ కోసం ఐదు సంవత్సరాలు కష్టపడి పార్టీ శ్రేయస్సు కోసం పాటుపడిన వారందరినీ కలుపుకొని కలిసికట్టుగా ముందుకు వెలితే గెలుపు ఖాయమన్నారు. జయరామ్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన అధ్యక్షులను, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లను, టీడీపీ శ్రేణులను కలుపుకొని ముందుకు వెళ్లి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణం, మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విడపనకల్లు మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్



విడపనకల్లు, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపిఎస్, గుంతకల్లు డీఎస్పీ జి.శివభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. విడపనకల్లు మండల పరిధి లోని హంచనహాళ్, గడేకల్లు, జనార్ధనపల్లి, పి.కొట్టాలపల్లి గ్రామాలలో ఈ కవాతు కొనసాగించారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు ఖాజా హుస్సేన్, నరేష్, హుస్సేన్ బాషా మరియు గుంతకల్లు సబ్ డివిజన్ స్పెషల్ పార్టీలు, ఉరవకొండ సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

### ప్రభుత్వం వచ్చిన వెంటనే బ్యాటరీ ట్రై సికిళ్ళు ఇప్పించే బాధ్యత నాది : అమిలినేని



శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద జరుగుతున్న విభిన్న ప్రతిభావంతుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర కార్యదర్శి డీఎన్ మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు వైపీ రమేష్, కుందుర్పి మండల విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు వెంకటేషులు, కళ్యాణదుర్గం మండల దివ్యాంగుల సంఘం నారాయణ స్వామి, శెట్టూరు మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, బ్రహ్మసముద్రం మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు నరసింహులు పాల్గొన్నారు. అమిలినేని మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, వారికి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు బాబు నాయుడు పింఛన్ 6000 రూపాయలు అందిస్తారని ప్రకటించడం హర్షించదగిన విషయం. గ్రామాలలో మంచి నీరు అందిస్తాం. దివ్యాంగులకు తప్పకుండా అవసరమైన కుటీర పరిశ్రమలు ఏర్పాటి చేసి ఉపాధి కల్పిస్తామని, అర్హులైన వారికి తగిన చోట ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని, దివ్యాంగులకు ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు కూడా మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం దివ్యాంగ సోదరులకు సన్మానం చేయడం జరిగింది.

## మీ కుటుంబంలో ఒకడిగా చేర్చుకున్నందుకు రుణపడి ఉంటా

›› మొదటి పేజీ తరువాయి

అంకె ఈశ్వరయ్య, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బాల్యం రాజేష్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మీలో ఒకడిగా ఉండటానికే వచ్చా నన్ను మీలో, మీకుటుంబంలో ఒకడిగా చేర్చుకున్నందుకు మీకు ఋణపడి ఉండి, మీ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానన్నారు. చాలా వెనుకబడిన నియోజకవర్గం ఇక్కడ అభివృద్ధి చేయాల్సింది చాలా ఉంది ఖచ్చింతంగా చేసి చూపిస్తా, బీటీపీ కాలువకు చంద్రబాబు నాయుడు గారు కాలువకు భూమి పూజ చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పనులు ఆపింది. అంతే కాకుండా కనీసం రైతులకు పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేశారు. జగన్ వచ్చిన ప్రతి సారి అదిగో చేస్తాం, ఇదిగో చేస్తామని మాటలు చెప్పి వెళ్లారే తప్ప కాలువ పనులను మాత్రం చేయకుండా ఆపారు. పక్కన నియోజకవర్గం కాలువ శ్రీనివాసులు గారితో కలసి చంద్రబాబు నాయుడి కాళ్ళు పట్టుకుని అయినా కాలువ పూర్తి చేసి నీరందిస్తా. ఎపిఐఐసి తీసుకున్న భూమిలో కొన్ని టమోటా ప్రాసెసింగ్ యూనిట్, గార్మెంట్ పరిశ్రమలు తీసుకువచ్చి యువతి, యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతా, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికలు వేసుకుని మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మించి సమస్యలు పరిష్కరిస్తాం. ఈ ప్రాంతంలో కచ్చితంగా నర్సింగ్ కలశాల తెచ్చి ఆడపిల్లలు చదువుకు మరింత అవకాశం కల్పిస్తామన్నారు. వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా..ఇవన్నీ చేయాలంటే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటువేసి ఎంపీ, ఎమ్మెల్యే లలను గెలిపించి చంద్రబాబు నాయుడి గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, పార్లమెంట్ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ వాల్మీకిలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వాల్మీకులను గుర్తించి వారికి అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే తప్పకుండా ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు అవకాశం ఉంటుంది. వాల్మీకుల గొంతు కోసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి, దాన్ని అడ్డుకోకపోవడం రంగయ్య చేతకాని తనానికి నిదర్శనం. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు 2017 డిసెంబర్ 02 న తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఘనత ఒక్క చంద్రబాబు నాయుడికే దక్కింది. ఏక సభ్య కమిటీ వేసి తప్పుడు రిపోర్ట్ ఇచ్చి ఎస్టీ జాబితాలో చేర్చకూడదని వైసీపీ ప్రభుత్వం దాన్ని తిరస్కరించింది. వాల్మీకి ఫెడరేషన్ ద్వారా ఒక రూపాయి కూడా ఇవ్వకుండా నిర్వీరం చేసింది ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని, కాబట్టి మనకు చంద్రబాబు నాయుడు గెలిస్తే తప్పకుండా మనకు తిరిగి మంచి రోజులు వస్తాయన్నారు. బీసీలకు 50 ఏళ్లకే ప్రతి నెల 4000 రూపాయలు పింఛన్ ఇస్తాం, చంద్రన్న భీమా పునరుద్దరించి దాన్ని 10 లక్షలకు పెంచి ఆదుకుంటాం. పార్లమెంట్ లో మన గళం వినిపించాలంటే ఎంపీ అభ్యర్థిగా నన్ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా అమిలినేని సురేంద్ర బాబు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వాల్మీకి సోదర, సోదరీమణులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం తనయుడు ప్రచారం



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజక వర్గం గుంతకల్లు పట్టణంలోని కసాపురం రోడ్డు మార్కెట్ ఏరి యా నందు జనసేన, బిజెపి బలపరిచిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం తనయుడు తెలుగుదేశం పార్టీ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడుకి సైకిల్ గుర్తుకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వ్యాపారస్తులకు అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర పరిస్థితి మారుతుందని, అన్ని కులాల వారు అభివృద్ధి పథంలో నడపడానికి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తారు కాబట్టి ప్రతి ఒక్కరూ గమనించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి నారా చంద్రబాబునాయుడును అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనను మరోసారి ఆశీర్వదించండి

›› మొదటి పేజీ తరువాయి

ఏ గడపకు వెళ్లినా ఎదురొచ్చిన ఓటర్లు "మా నమ్మకం జగన్.. మా ఓటు ఫ్యాన్ గుర్తుకే" అంటూ ఎమ్మెల్యే అభ్యర్థిని ఆశీర్వదిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంతటి ప్రజాదరణకు కారణం అయిన సీఎం జగనన్నకు రుణపడి ఉంటా నంటూ నిరుపేదల కడుపు నిండాలన్నా వారి బతుకులు మారా లన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని గ్రామస్తులకు సూచించారు. అదేవిధంగా మాయమాటలతో మోసం చేయడానికి కొత్త ఎత్తుగడలతో వస్తున్న ప్రతిపక్ష కూటమి సభ్యులకు ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరా రు. సంక్షేమ సారధి జగనన్నకు వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేక కుట్రలకు తెరలేపిన వారి పార్టీలు కనుమరుగవబోతున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఎమ్మెల్యే అభ్యర్థి కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ భాష, ఎంపీపీ రఫీ నాయక్, జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి, కన్వీనర్ ఫయాజ్, సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, కుర్లి శివారెడ్డి స్థానిక వైస్సార్సీపీ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి పలువురు టిడిపిలోకి చేరిక

### మైనార్టీ ఆటో యూనియన్ నాయకులను పార్టీలోకి ఆహ్వానించిన గుమ్మనూరు శ్రీనివాసులు



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పరిచయ కార్యక్రమంలో భాగంగా గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు సమక్షంలో గుంతకల్లు పట్టణం 23వ వార్డులో నివాసం ఉంటున్న మాజీ కౌన్సిలర్ బినిగేరి విజయభాస్కర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు వైస్సార్సీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి చేరడం జరిగింది. తదనంతరం 28వ వార్డు ఇంచార్జి శ్రీధర్ సమక్షంలో మైనారిటీ ఆటో యూనియన్ నాయకులు శంసుద్దీన్, ఉస్మాన్, గౌస్ కార్యకర్తల ను గుమ్మనూరు శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రత పటిష్టంగా ఉండాలి

›› మొదటి పేజీ తరువాయి

253 పోలింగ్ కేంద్రాలు గాను 308 బ్యాలెట్ యూనిట్లు, 308కంట్రోల్ యూనిట్లు, 361 వివి ప్యాట్ లు,158 – పెనుగొండ నియోజకవర్గానికి 265 పోలింగ్ కేంద్రాలకు గాను 323 బ్యాలెట్ యూనిట్లు, 323 కంట్రోల్ యూనిట్లు, 376 వివి ప్యాట్ లు,159–పుట్టపర్తి నియోజకవర్గంలోని 241 పోలింగ్ కేంద్రాలలో 292 బ్యాలెట్ యూనిట్లు, 292 కంట్రోల్ యూనిట్లు , 342 వివి ప్యాట్ లు,160 – ధర్మవరం నియోజకవర్గానికి 290పోలింగ్ కేంద్రాలలో 353 బ్యాలెట్ యూనిట్లు, 353 కంట్రోల్ యూనిట్లు, 407 వివి ప్యాట్ లు,161– కదిరి నియోజకవర్గానికి 281 పోలింగ్ కేంద్రాలలో 342 బ్యాలెట్ యూనిట్లు, 342కంట్రోల్ యూనిట్లు, 396 వివి ప్యాట్ లు పంపడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్, వెంకటస్వామి, డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు, శేఖర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## వైసిపికి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరిన 30 కుటుంబాలు



శెట్టూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం నూతిమడుగు గ్రామానికి చెందిన 30వైసీపీ కుటుంబాలు దొమ్మల నాగరాజు, ఆవుల బొమ్మన్న, బోయ నల్లప్ప, చిన్న అక్కులన్న, కదిరిప్ప గారి నాగరాజు, కదిరిప్ప గారి నరసింహులు, బోయ గంగన్న, బోయ నల్లప్ప గారి ఆంజనేయులు, బోయ మధు, బోయ అనిల్, బోయ రాజా, బోయ మధు, బోయ అక్కులన్న, బోయ చిన్న, కావలి ఎర్రిస్వామి, బోయ రమణ, బోయ అభి, బోయ ఆదర్శ్, బోయ లక్ష్మన్న, బోయ నవీన్, బోయ నరేష్, బోయ రామాంజనేయులు, బోయ నాగేంద్ర, బోయ ఆంజనేయులు, హరీష్, గొల్ల అక్కులన్న, గొల్ల పాండు, గొల్ల బాలు, గొల్ల రామ్మోహన్, గొల్ల హరి కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పార్టీలోకి చేరారు.



## వ్యక్తి ఆత్మహత్య

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని టీవీ టవర్ కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ రహీం (27) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. టీవీ టవర్ రామకృష్ణ కాలనీకి చెందిన రహీం ట్రాక్టర్ డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. నగర శివారులో ని చిన్మయ నగర్ సమీపంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్న అతనిని స్థానికులు గమనించి 108కు సమాచారాన్ని అందించారు. దీంతో వారు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని తడకలేరు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో సోమల దొడ్డి గ్రామానికి చెందిన యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోముల దొడ్డి గ్రామానికి చెందిన సాయికుమార్ తన ద్విచక్ర వాహనంలో అనంతపురం నుంచి సోమల దొడ్డి కి వెళు ్తుండగా రహదారిపై కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం ఒక్కసారి అదుపుతప్పి బోల్తా పడి డివైడర్ ను ఢీ కొంది. దీంతో తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన గూటికి రమేష్ బాబు...

### పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ప్రజారాజ్యం పార్టీ తరపున 2009 సార్వత్రిక ఎన్నికల్లో పెనుగొండ నుంచి పోటీ చేసిన కురబ రమేష్ బాబు జనసేన గూటికి చేరుకున్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు ఆకర్షితులైన రమేష్ బాబు సోమవారం స్థానిక రాంనగర్ కార్యాలయంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సమక్షంలో పార్టీలోకి చేరారు. రమేష్ బాబుకు జిల్లా అధ్యక్షులు వరుణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ నిబద్ధత కలిగిన నాయకులు కార్యకర్తలకు జనసేన పార్టీలో ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రమేష్ బాబు మాట్లాడుతూ.. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా జనసేన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ.. వరుణ్ నాయకత్వంలో జిల్లాలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఈడిగ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి శివ, పెనుకొండ మండల అధ్యక్షుడు మహేష్, సోమందేపల్లిమండల అధ్యక్షుడు జాబివుల్ల, పరిగి మండల అధ్యక్షుడు ఆర్ సురేష్, జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి రమేష్, పెనుగొండ మండల ఉపాధ్యక్షుడు సురేష్, జనసేన నాయకులు రాజేష్, హరీ, బద్రి, బంగారు అశ్వత్, సంజీవ. శివశంకర్, హనుమంతు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జక్కలవడికి గ్రామ వాలంటరీలు పదిమంది రాజీనామా

**కనేకల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జక్కలవడికి గ్రామం సచివాలయానికి సంబంధించిన పదిమంది వాలంటరీలు మూకుమ్మడి రాజీనామా చేశారు. అన్వేషు, గంగాధర, అరుణ, భువనేశ్వరి, ప్రతాపరెడ్డి, ఎర్రమ్మ, నాగేష్, మహంకాళి, శ్రీరాములు, గీతమ్మ పదిమంది రాజీనామా చేశారు. ఈ రాజీనామాను గ్రామ పంచాయతీ ఈవో మరియు ఇన్చార్జి ఎంపీడీవో ఆమోదించారు. గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వం అందించిన పరికరాలన్నీ స్వాధీనం చేసుకొని వారి రాజీనామాను ఆమోదించినట్లు ఇన్చార్జి ఎంపీడీవో గూడెన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఇంటివద్దకే రూ.4వేలు పింఛన్ ఇస్తాం

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం ఐపార్స్ పల్లి గ్రామంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సోదరి రాధామాధవి, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3000 పింఛన్ ఇస్తానని చెప్పి నాలుగున్నారెళ్లకు అది విడతల వారీగా ఇచ్చారని, కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి వద్దకే 4000 రూపాయలు పింఛన్ ఇస్తారని, అది సాకారం కావాలంటే అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దుర్మార్గపు అరాచక వైకాపా పాలనను.. అంతమొందించాలి

### తెదేపా, బిజెపి, జనసేన కూటమి విజయమే లక్ష్యంగా శ్రేణులు కృషి చేయాలి

### ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్, అనంత ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దుర్మార్గపు అరాచక వైకాపా పాలనను అంతమొందించి, తెదేపా, బిజెపి, జనసేన కూటమి విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్, అనంత ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల వ్యవసాయ క్షేత్రంలో తెదేపా, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉరవకొండ మండల పార్టీ కన్వీనర్ విజయభాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి నియోజకవర్గం నుంచి కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తొలుత ఎమ్మెల్యే కేశవ్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. క్షేత్రస్థాయిలో లోపాలను సరిచేసుకొని, ఎప్పటికప్పుడు ప్రచార శైలిని ప్రజల్లో ఉధృతం చేయాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కూటమి శ్రేణులను ఉత్తేజపరిచారు. ఓటరు జాబితా పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా యువతను ప్రోత్సహిస్తూ వారికి ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలనను ఇంటికి సాగనంపి, రాష్ట్ర అభివృద్ధిని తిరిగి పరుగులు పెట్టించేందుకే బిజెపి, జనసేన పార్టీలతో కలిసి తెదేపా కూటమిగా ఎన్నికల్లోకి వెళు ్తన్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో జగన్ ఐదేళ్ల పాలన సాగిందన్న విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు. ప్రతి కార్యకర్త తమ బూత్ పరిధిలోని ఓటర్లను ప్రభావితం చేసి గెలుపు పై తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని అవగాహన కల్పించారు. నియోజకవర్గంలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఫోన్ చేస్తే స్పందించే పయ్యావుల కేశవ్ ను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి కి లేదని విమర్శించారు. తెదేపా హయాంలో 11 చెరువులను కృష్ణా జలాలతో నింపి రైతులకు అండగా నిలిచినట్లు గుర్తు చేశారు. గతేడాది తీవ్ర వర్షాభావంతో ఎండిన పంట పొలాలకు కాపాడేందుకు విశ్వేశ్వర్ రెడ్డి కనీసం సాగునీరు అందించే ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గపు చర్యగా మండిపడ్డారు. పట్టణంలో కనీసం తాగునీటి ఎద్దడిని పరిష్కరించలేని అసమర్థుడు వై విశ్వేశ్వర్ రెడ్డి అని విమర్శించారు. ఎన్నికల సమరానికి సమయం లేదని, పరిస్థితులన్నీ కూటమికి అనుకూలంగా ఉన్నాయని ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా అత్యధిక మెజార్టీతో అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అందరికీ ఒక్కొక్కరికి రూ 15 వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 1500 , దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు. చంద్రబాబు ను ముఖ్యమంత్రిగా చేసుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పురోభివృద్ధి కి కేంద్ర సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీధర్ చౌదరి, కురుగుంట బ్రహ్మయ్య, మల్లికార్జున, ప్రతాప్ నాయుడు, వెంకటేశులు, ప్రసాద్, మారయ్య, రాధాకృష్ణ, రేగాటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, జంగడి గోవిందు, బిజెపి నాయకులు కొనకొండ్ల రాజేష్, లక్ష్మీనారాయణ, హరి ప్రసాద్ చౌదరి, జనసేన నియోజకవర్గం గౌతమ్ కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా విజయానికి కృషి చేస్తాం.

### అనుచరులతో సమావేశమైన మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్: తరిమెల కోనారెడ్డి.



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ తరిమెల కోనారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మండల వ్యాప్తంగా ఉన్న తన అనుచరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనేయులు. అనంతపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ గెలుపునకు అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## మరో సారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందాం - మెట్టు గోవిందరెడ్డి



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండల పూలకుంట గ్రామం లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అనంతపురం రాయదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ పలకరిస్తూ, ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. గడప దగ్గరకు సంక్షేమ పాలన అందాలి అంటే మరోసారి ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలని తెలిపారు “ఫ్యాన్” గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలను అందించి అభ్యర్థించారు. ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని.

అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నను రాబోయే ఎన్నికలలో మళ్ళీ గెలిపించాలని స్థానిక ప్రజలను మెట్టు గోవిందరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీన ర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, కాంట్రాక్టర్స్ కొత్తపల్లి సత్తిరెడ్డి కేపీ దొడ్డి సర్పంచ్ రమేష్ ఎంపీపీ భవాని, బేలోడ్ సర్పంచ్ కోట్ల రమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వన్నప్ప, బేలోడు రామాంజనేయులు, రాజు సర్పంచులు ఎంపీటీసీలు,,ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అభిమాను లు, తదితరులు పాల్గొన్నారు.

## అస్మిత్ గెలుపే,కాకర్ల బ్రదర్స్ లక్ష్యం..



**తాడిపత్రి మేజర్ న్యూస్:** జేసీ.అస్మిత్ రెడ్డి గెలుపు కోసం తమ శాయ శక్తులా కృషి చేస్తామని కాకర్ల సోదరులు పేరు కొన్నారు.. సోమవారం తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీ, బొందలదిన్నె గ్రామాల్లో కాకర్ల రంగనాథ్, కాకర్ల జగన్నాథ్, కాకర్ల రంగనాయకులు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ పాలన గురించి ప్రజలకు వివరించడంతో పాటు తెదేపా అధికారంలోకి వస్తే ప్రజలకు, రాష్ట్రానికి కలిగే ప్రయోజనాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రి ఎమ్మెల్యే గా గెలుపొందితే నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్రంలోనే చెప్పుకునే స్థాయిలో ఉంటుందని తెలియజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీఅస్మిత్ రెడ్డి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలతో చేతులు జోడించి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతుల గంగాధర్ యాదవ్, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'సూర్య' కథనానికి స్పందన

### వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతలో పెరుగుతున్న అగ్ని ప్రమాదాలు ఉన్న శీర్షికన సూర్యాలో కథనం ప్రచురించడంతో అగ్నిమాపక శాఖ అధికారులు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా అగ్నిమాపక అధికారి వి .శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సహాయ అగ్నిమాపకాధికారి కె పి లింగమయ్య ఆధ్వర్యంలో సోమవారం టవర్ క్లాక్, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, కోర్టు రోడ్డు ప్రాంతాల్లో అగ్నిమాపక నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది తో పలు కూడలిలో డెమో ద్వారా నీటి విన్యాసాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది వెంకటరామయ్య, వెంకటేశులు, రవికుమార్ నాయక్, వీరేష్ గౌడ్, శ్రావణ్ కుమార్, పి. శ్రీనివాస్ నాయుడు, అంకిరెడ్డి, తిరుపాల్, నరేష్, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల మాయ మాటలు
# నమ్మి మోసపోవద్దు : శంకర నారాయణ

### సంక్షేమం కొనసాగలంటే జగనన్న మళ్ళీ సీఎం కావాలి..వీరాంజనేయులు



**గార్లదిన్నె మేజర్ న్యూస్** అధికారం దక్కించుకోవడానికి ప్రజలను మోసం చేస్తూ మాయ మాటలు చెప్పే తెలుగుదేశం పార్టీని నమ్మి మోసపోవద్దని పెనుకొండ ఎమ్మెల్యే మరియు అనంతపురం వైయస్సార్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ, శింగనమల వైయస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ప్రజలను కోరారు. గార్లదిన్నె మండలం కోటంక , బూదేడు, సంజీవపురం,కృష్ణాపురం గ్రామాలలో గడప గడపకు వైయస్సార్సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వారికి అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టారు. అభిమానులు పూల వర్షం కురిపించారు. అనంతరం వారు ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్తించారు. మే 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్, శింగనమల నియోజకవర్గ అభ్యర్థులైన తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శంకర నారాయణ, వీరాంజనేయులు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల లో దేశంలో ఈ రాష్ట్రంలో లేని విదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ విప్లవం నడిచిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని చెప్పారు. స్కూలుకు వెళ్లే చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ళ వరకు లబ్దిని చేకూర్చారని వెల్లడించారు. ఇటువంటి సంక్షేమ పాలన ఇలాగే కొనసాగలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే గతంలో చంద్రబాబు నాయుడు రాక్షస పాలన చూశామని ప్రజలకు ఏ మంచి చేయకపోగా రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకు తిన్నారని ఆరోపించారు. మళ్ళీ అలాంటి రాక్షస పాలన మనకు వద్దన్నారు. ప్రజలు కూడా విజ్ఞతతో ఆలోచించి సీఎం జగన్ సంక్షేమ పాలనకు అండగా నిలవాలని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తు కే మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణరెడ్డి,కణంపల్లి నరేందర్, ఎంపీపీ వెంకట్ నారాయణ, బండి లలిత కళ్యాణి, ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేము చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** వైసీపీ అధికారంలోకి వచ్చాక అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ఇక్కడి ప్రజలకు తెలుసని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఐదేళ్ల కాలంలో ఏకంగా రూ.1045 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని స్పష్టం చేశారు. నగరంలోని 3వ డివిజన్‌లో సోమవారం 'ఇంటింటికీ వైసీపీ' నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాలు తెలుపుతూ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర సాధికార యాత్ర పేరుతో అనంతపురానికి వచ్చిన బాలకృష్ణ.. ఇక్కడి అభివృద్ధి విషయంలో చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే అనంత స్పందించారు. బాలకృష్ణకు అర్థంపర్థం లేని ఆవేశం తప్పితే ఎలాంటి అవగాహన లేదని అన్నారు. అనంతపురంలో అభివృద్ధి లేదని.. బ్రిడ్జి, నాలుగు లైన్ల రోడ్డు టీడీపీ హయాంలో ప్రారంభించారని చెప్పడం బాలకృష్ణ అవగాహన రాహిత్యానికి నిదర్శనమని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవ, కేంద్రం సహకారానికి తోడు తాను ఎంపీగా పని చేసిన సమయంలో ఉన్న పరిచయాలతో పనులు మంజూరు చేయించుకున్నామన్నారు. రికార్డు స్థాయిలో 18 నెలల్లోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించామని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే అవగాహన లేకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును బాలకృష్ణ చదివారని విమర్శించారు. బాలకృష్ణతో పాటు ఆయన పక్కనున్న వాళ్లకు కూడా ఇక్కడి పరిస్థితులు తెలియవని చురకలంటించారు. సినిమాల్లో లాగే రాజకీయాల్లోనూ బాలకృష్ణ నటిస్తున్నారని అన్నారు. హిందూపురంలో తండ్రి ఎన్టీఆర్ చరిష్మా, సినీ గ్లామర్ వల్లే బాలకృష్ణ గెలుస్తున్నాడని.. అక్కడి ప్రజలకు ఆయన చేసిందేమీ లేదన్నారు. అనంతపురంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపిస్తోందని, ఈ విషయం ఇక్కడి ప్రజలకు తెలుసని చెప్పారు. సంక్షేమ పథకాలకు తోడు ఎన్నడూ లేని విధంగా రూ.1045 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమపై విశ్వాసం ఉంచారని, వారి ఆశీస్సులతో మరోసారి గతం కంటే అధిక మెజార్టీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మరో 30 ఏళ్లు అనంతపురం వైసీపీకి కంచుకోటగా మారుతుందని అన్నారు.



### ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డిని గెలిపించాలని జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ కోరారు. ఇంటింటికీ వైసీపీ పేరుతో ఎన్నికల ప్రచారానికి వెళ్తుంటే ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని, సచివాలయాల పరిధి నుంచే అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు మద్దతుగా ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతపురంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, దీన్ని మరింతగా కొనసాగించాలంటే అనంత వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ రీజనల్ డిప్యూటీ కో ఆర్డినేటర్ రాగే పరుశురాం, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, టీటీడీ బోర్డ్ మెంబర్ అశ్వర్థ నాయక్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, బీసీ సెల్ రీజనల్ కో ఆర్డినేటర్ రమేష్ గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, జేసిఎస్ జిల్లా అధ్యక్షుడు వెన్నం శివారెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, వర్ఫ్ బోర్డ్ జిల్లా అధ్యక్షుడు రిజ్వాన్, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నియాజ్, జిల్లా కార్యదర్శి గోపాల్‌మోహన్, యువజన విభాగం నగర అధ్యక్షుడు వాసగిరి నాగ్, స్థానిక కార్పొరేటర్ అంకె కుమారమ్మ, కార్పొరేటర్లు బండి నాగమణి, ఎం దేవి, హసీనా బేగం, లావణ్య, లీలావతి, రాజేశ్వరి, అబుసులెహ, లాలూ, బాలాంజినేయులు, సంపంగి రామాంజనేయులు, నరసింహులు, కమల్ భూషణ్, అనిల్ కుమార్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, శ్రీనివాసులు, శేఖర్‌బాబు, రహంతుల్లా, జేసిఎస్ కన్వీనర్లు లక్ష్మన్న, చింతకుంట మధు, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, వైసీపీ నేతలు కృష్ణమూర్తి, సురేష్, దాదు, రాజారెడ్డి, నదీం, కెప్టెన్ షెక్షా, రామయ్య, చలపతి, లిఖిల్‌రెడ్డి, జావీద్, అనిల్‌కుమార్ గౌడ్, నాగార్జునరెడ్డి, రాధాయాదవ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి పరిటాల కుటుంబం

- బీసీలంతా పరిటాల కుటుంబం వైపు..
- ప్రకాష్ రెడ్డి గుండెల్లో రైళ్లు
- ప్రకాష్ రెడ్డి బీసీల ఆగ్రహం చవి చూడక తప్పదు
- దశాబ్దాలుగా మీ వెంట ఉన్నావారు టీడీపీలోకి వస్తున్నారు
- జయహెూ బీసీ సభలో మాజీ మంత్రి పరిటాల సునీత
- 4 మండలాల నుంచి 100 కుటుంబాలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరిక
- రామగిరి మండల వైస్ ఎంపిపి, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ సరళ భర్త రామాంజనేయులు టిడిపిలో చేరిక







**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

గత కొన్ని దశాబ్దాలుగా మీ వెంట నడిచి.. కాంగ్రెస్ జెండాను ఆ తర్వాత వైసీపీ జెండాను మోసిన నాయకులు మా వైపు వస్తున్నారంటే.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పతనం ఎప్పుడో ప్రారంభమైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ, సదాశివ నగర్ కాలనీలో జయహెూ బీసీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానికంగా వైసీపీకి చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు 70కుటుంబాలవారు తెలుగుదేశం పార్టీలో చేరారు. పరిటాల సునీత స్వయంగా వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లు తాము కాంగ్రెస్ పార్టీలోనూ, వైసీపీలోనూ ఉన్నామని.. కానీ ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక తీవ్ర ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ హాయంలో కూడా ఏ రోజు తాము ఇన్ని ఇబ్బందులు పడలేదన్నారు. అందుకే తాము టీడీపీలోకి వచ్చినట్టు చెప్పారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ ప్రస్తుతం పార్టీలోకి వస్తున్న వలసలు చూస్తుంటే.. కొన్ని గ్రామాల్లో వైసీపీకి ఏజెంట్లు కూడా ఉండే పరిస్థితి లేదన్నారు. ఊళ్లకు ఊళ్లే వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. ఇన్ని రోజులు ఇలాంటి వ్యక్తులకా మేము సాయం చేసింది.. అండగా నిలబడిందనే బాధ వారిలో కనిపిస్తోందన్నారు. బీసీలకు న్యాయం చేసేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు. గత ఎన్నికల్లో బీసీల్లో చాలా మంది వైసీపీకి ఓటు వేశారని మీకు ఎలాంటి ప్రయోజనం కల్గిందని ప్రశ్నించారు. కనీసం ఒక్క రుణమైనా ఇచ్చారేమో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. బీసీల ద్రోహిగా ఉన్న వైసీపీకి మీరు బుద్ధి చెప్పాలని సునీత పిలుపునిచ్చారు.

### 4 మండలాల నుంచి 100 కుటుంబాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి చేరిక

రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. రామగిరి మండలం మాదాపురం, నసనకోట పంచాయతీలనుంచి 15కుటుంబాల వారు, రాప్తాడు మండలం, యర్రగుంట గ్రామానికి చెందిన 11కుటుంబాల వారు, కనగానపల్లి మండల కేంద్రం నుంచి 4కుటుంబాల వారు , అనంతపురం రూరల్ మండలంలోని పలు కాలనీలకు చెందిన 70కుటుంబాలవారు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరందరికీ మాజీ మంత్రి సునీత, పరిటాల సిద్దార్థ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని.. టీడీపీ విజయం కోసం కృషి చేయాలని సూచించారు. ఇంకా వైసీపీ వారు పార్టీలోకి రావాలనుకుంటే ధైర్యంగా రావచ్చని.. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని.. మీకు పరిటాల కుటుంబం అండగా ఉంటుందన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. రామగిరి మండలం మాదాపురం పంచాయతీ పి.ఆర్. కొట్టాల గ్రామం నుంచి, స్థానిక ఎంపిటిసి, రామగిరి మండల వైస్ ఎంపిపి ఎస్.సంపత్ కుమార్ తో పాటు వై.విజయ్ కుమార్, వై.కళ్యాణ్ కుమార్, వై.పోతలయ్య, డి.రామాంజనేయులు, కే.వారాదయ్య, జె.ఓబిలేసు, వై.జస్వంత్, ఎస్.నరసింహులు, వై. లింగమయ్య, కే.జి.కుంట గ్రామం నుంచి కుమ్మర వీరాంజనేయులు మరియు నసనకోట గ్రామం నుంచి కట్టుబడి రామాంజనేయులు (ఇతని భార్య సరళ ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్) కట్టుబడి శ్రీరాములు, కట్టుబడి ముత్యాలమ్మ, కురుబ శివ అలాగే రాప్తాడు మండలం యర్రగుంట గ్రామానికి చెందిన చీమల కృష్ణయ్య, చీమల ఆదెమ్మ, సంగాలప్ప, హరిజన రాముడు, శ్రీపురం నరసింహ, చీమల ముత్యాలమ్మ, చీమల లక్ష్మీదేవి, ఉప్పర లక్ష్మన్న, ఉప్పర నరసింహులు, సుబ్బరాయుడు, సంగాల వెంకట్రాముడు, కనగానపల్లి మండలకేంద్రంనుంచి దాసరి నగేష్, దాసరి ఓబిలేసు, దాసరి హనుమంతు, దాసరి లక్ష్మీనారాయణ, అనంతపురం రూరల్ మండలం, అక్కంపల్లి పంచాయతీ, సదాశివనగర్, ఇతర కాలనీల నుంచి వెంకటనారాయణ, రఘురామయ్య, వెంకటేష్ నాయక్, మస్తాన్, నారాయణప్ప, శంకర్ గార్ల ఆధ్వర్యంలో 70 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలోకి చేరారు.



## వైయస్ షర్మిలా రెడ్డి పర్యటన
# విజయవంతం చేయండి

**శింగనమల మేజర్ న్యూస్ :**

మాజీ మంత్రి నియోజకవర్గ కాంగ్రెస్ .సిపిఐ. సిపిఎం. ఉమ్మడి అభ్యర్థి సాకే శైలజనాథ్ ఈనెల 18వ తేదీ నియోజకవర్గ పరిధిలోని నార్పల మండల కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి రానున్నట్లు మాజీ మంత్రి నియోజకవర్గ కాంగ్రెస్ సిపిఐ. సిపిఎం. ఉమ్మడి అభ్యర్థి సాకే శైలజనాథ్ తెలిపారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఎజెండా లేకుండా ఎన్నికలకు వెళ్తున్నాయని. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందని. పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ. ఇన్సూరెన్స్. సకాలంలో అందించి ఆదుకున్నామన్నారు. కావున నెల 18వ తేదీన నార్పల మండల కేంద్రంలో సాయంత్రం నాలుగున్నర గంటలకు బహిరంగ సభలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పాల్గొంటారని కావున నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు .పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి. రాష్ట్ర ఓ బి సి నాయకులు రామ్ చరణ్ యాదవ్. ఆదినారాయణ. కాంగ్రెస్ పార్టీ సిపిఎం సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగివేమన బ్రహ్మోత్సవాలు

### – భక్తులతో కిక్కిరిసిన వేమన ఆలయం



గాండ్లపెంట, మేజర్‌న్యూస్ :మండలంలోని కటారుపల్లి గ్రామంలో వేగివేమన బ్రహ్మోత్సవాలు అంత్యత వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున కుంభం పోయుట కార్యక్రమం ద్వారా యోగి వేమన బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా.. కుంభం తీసుకెళ్లడానికి పరిసరి గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సోమవారం రాత్రి చాందిని బండ్ల మెరువణి, పానకం, ఎండ్ల బండ్ల మెరువణి నిర్వహించారు. కటారుపల్లి క్రాస్‌కు చెందిన కటారుపల్లి క్రాస్‌కు చెందిన వేమనారాయణ, దొడ్డెప్పలు, కటారుపల్లిగొల్లపల్లి ఒకరు చాందిని బండ్లను మెరువణి నిర్వహించారు. విద్యుద్దీపా కాంతుల మధ్య చాందిని బండ్ల మెరువణి చేపట్టడం జరిగింది. అంతే కాకుండా పరిసర గ్రామాల వాసులు ఎండ్ల పానకం బండ్లను ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి, భక్తలకు పానకం పంపిణీ చేశారు. అలాగే యోగివేమన బ్రహ్మో త్సవాలకు తరలివస్తున్న భక్తులకు పీఠాధిపతి తుంగా నందవేమారెడ్డి పెద్ద ఎత్తున భోజన వసతిని ఏర్పాటు చేశారు. భక్తుల కాలక్షేపం కోసం ఆర్కెస్ట్రాను మూడు ప్రాంతాలలో ఏర్పాటు చేయించారు. యోగి వేమన బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తుల తరలివచ్చి, వేమన సమాధిని దర్శించుకోవడం జరిగింది. మూడు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా పీఠాధితులు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## నేడు పెడబల్లిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ ప్రచారం

### – హాజరుకానున్న మంత్రి పెద్దిరెడ్డి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండలంలోని పెడపల్లి పంచాయతీలో నేడు కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించినట్లు వైఎస్ఆర్సిపి నాయకులు హరీష్ రెడ్డి తెలిపారు. ప్రచార కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ పాల్గొనడం జరుగు తుందని , ఇంటికి వెళ్లి వైసిపి కి ఓటు వేయాలని కోరడం జరుగుతుందన్నారు. వారి రాక సందర్భంగా పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేయటం చేపట్టడం జరిగింద న్నారు. మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రచార కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటను సన్మానించిన పవన్‌కుమార్‌రెడ్డి

కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన తెదేపా నాయ కులు, వాల్మీకి విద్యా సంస్థ అధినేత పవన్‌కు మార్‌రెడ్డిని తెదేపా పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్య దర్శిగా నియమించడం జరిగిం ది. సోమవారం కదిరి ఎమ్మె ల్యే అభ్య ర్థి కందికుంట వెంకట ప్రసాద్‌ను కలిసి పూల మాలలు, దుశ్శాలువలతో పవన్ కుమార్‌రెడ్డి సన్మానించారు. అనంతరం పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కృషి కారణంగానే పార్టీలో చేరిన అనతి కాలంలోనే తనకు పదవి రావడం జరిగిందన్నారు. కందికుంట వెంకటప్రసాద్‌కు ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్లు పేర్కొన్నారు. పార్టీ తనపై విధించిన బాధ్యతలను, కందికుంట వెంకటప్రసాద్ నమ్మకాన్ని నిలబెట్టుకొం టానని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ గెలుపుకోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కందికుంట సైతం పవన్‌కుమార్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## డొనేకల్లు, విడపనకల్లు చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీలలో పాల్గొన్న సెబ్ అదనపు ఎస్పీ

### – ప్రతీ వాహనాన్ని లోతుగా చెక్ చేయాలని సూచనలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కర్నాటక సరిహద్దుల్లో నిర్వహిస్తున్న విడపనకల్లు, డొనేకల్లు ఇంటిగ్రేటెడ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెహికల్ మూవ్మెంట్ రిజిష్టర్ ను పరిశీలించారు. కర్నాటకకు వెళ్లొచ్చే వాహనాలను లోతుగా చెక్ చేయాలన్నారు. కర్నాటక లిక్కర్, డబ్బు, చీరలు, తదితరాలు అక్రమంగా తరలించకుండా నిరంతర తనిఖీలు చేయాలి... సీజర్స్ పెంచాలన్నారు. చెక్ పోస్టుల గుండా వెళ్లొచ్చే రహదారులకు ప్రత్యామ్నాయంగా ఉన్న అడ్డదారులు, కాలినడక మార్గాలపై రూట్ వాచ్ పెట్టి అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేయాల న్నారు. ఈ చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీలలో పాల్గొని ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా చెక్ చేయించారు.



# టీడీపీని వీడి వైఎస్ఆర్‌సీపీలో చేరిక

### – ఎమ్మెల్యే అనంత సమక్షంలో 300 కుటుంబాలు చేరిక
### – భవానీ నగర్‌లో తెలుగుదేశం పార్టీకి షాక్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** నగరంలోని 9వ డివిజన్ భవానీనగర్‌లో తెలుగుదేశం పార్టీకి షాక్ తగిలింది. టీడీపీ నేతలు గుజ్జల తిరుపాల్, ఆదిశేషు, శివ, సూరితో పాటు సుమారు 300 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్ఆర్‌సీపీలో చేరారు. సోమవారం భవానీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వారంతా వైసీపీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే అనంత వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అనంతపురం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీలోకి చేరడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా వైసీపీ విజయం కోసం పని చేయాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతపురంలో అభివృద్ధి జరిగిందని, ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డికి తోడుగా నిలబడేందుకు తాము టీడీపీ వీడి వైసీపీలో చేరినట్లు గుజ్జల తిరుపాల్ తెలిపారు. అనంత విజయంలో తాము భాగస్వాములవుతామని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదలకు మంచి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ రాగే పరశురాం, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ రీజనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, కార్పొరేటర్లు ఎం.దేవి, సాకే చంద్రశేఖర్, సైఫుల్లా బేగ్, లీలావతి, కమల్‌భూషణ్, అనిల్ కుమార్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షుడు రిజ్వాన్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, జేసీఎస్ క్లస్టర్ కన్వీనర్ లక్ష్మన్న, వైసీపీ నేతలు గంగాధర్, కృష్ణమూర్తి, నదీం పాల్గొన్నారు.

# వైసీపీలోకి 50 కుటుంబాలు చేరిక..

### – ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని టీ. సదుం పంచాయతీ చెందిన కాటేపల్లి , నందిగానిపల్లి ,సున్నంపల్లి , ఎర్ర చెరువుపల్లి , బేరుపల్లి గ్రామాల ప్రజ లు ఎంపీటీసీ హిమదర్ రెడ్డి, బిసి కన్వీనర్ మోహన, మాజీ సర్పం చ్ రామిరెడ్డి, అగ్రి అడ్వైజర్ చైర్మన్ కొండ మల్లికార్జున జనార్ధన్ రెడ్డి, రమణారెడ్డి సచివాలయ కన్వీనర్ రెడ్డి పీరా ఆధ్వర్యంలో సోమవారం 50 కుటుం బాలు టిడిపిని వీడి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్, కదిరి ఎన్నిక ల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి వజ్ర భాస్కరరెడ్డి లు కండు వాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో సుభాహన్, బాబ్జాన్, అక్బర్, మహమ్మద్, ఇంతియాజ్, నౌషాద్, షబ్బీర్, రహమాతు ల్లా, హాసన్, ముబారక్, ముజీబ్, చెన్నారెడ్డి, శివారెడ్డి, రాము, పీరా సాహెబ్, బావసాహెబ్, శ్రీనివాసులు, మంజు నాథ్, ఆంజనేయులు, క్రిష్టప్ప, వెంకటరమణ, నరసింహులు, శ్రీనివా సులు, రామయ్య, లక్ష్మీనారాయణ, శ్రీరా ములు, మనోహర్, అనిల్ కుమార్, మహే ష్, రామచంద్ర, డి రామిరెడ్డి, సుబ్బారెడ్డి, మదన్మోహనరెడ్డి, తిమ్మరాజు, మునీప్ప, ఆనంద, హరీష్, రేవంత్ రెడ్డెప్ప, మనో హరరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హిమాదార్ రెడ్డి, బీసీ కన్వీనర్ మోహన్, అగ్రి అడ్వైజర్ చేర్మేన్ కొండా మల్లికార్జున, ఎ.రమణ రెడ్డి, జి. జనార్ధ రెడ్డి, మాజీ సర్పంచ్ రామిరెడ్డి రెడ్డి, పీరా, శ్రీనివాసులు, మనో హర్, వైయస్ ఆర్ సిపి నాయకులు, కార్య కార్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాతా,శిశు మరణాలను నివారించాలి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 6 శిశుమరణాలు , 2 మాతృమరణాలు కు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్ , సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్బంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, ముక్యంగ.శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు. మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటి కారణం తో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు . ఐసిడి యస్. ప్రాజెక్టు వారు. గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి. రక్త హీనతతో. బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,అలాగే మాతృ మరణం జరిగినపుడు. జిల్లా నోడల్ టీం కూడా చేత్రస్థాయికి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్బిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు. ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని , ప్రతి గర్భిణీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం 10 డెలివరీలు చేయాలనీ తెలిపారు. ఈ సమావేశంలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ .యుగంధర్ మాట్లాడుతూ రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కువ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్బవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆసుపత్రి నిపుణులు డా నవీన్ ,డా శంకర్ నారాయణ , డా అరుణ జ్యోతి ,ఐ సి డి యస్ ప్రాజెక్ట్ డైరెక్ట. డా శ్రీదేవి ,108 వాహనాల కో ఆర్డినేటర్. సంజీవ్ రెడ్డి ,ఎంపి హెఛ్ ఈ ఓ లక్ష్మన్న , ఎంపి హెఛ్ యస్ హేమలత , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం త్రీటౌన్ సి.ఐ ధరణీకిశోర్ ఈరోజు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ పోలుసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను స్టేషన్ కు పిలిపించి ఎన్నికల వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లకు దిగరాదని సూచించారు. ప్రశాంతంగా జీవించాలని... పాత పంథా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి.ఐ హెచ్చరించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి..

**-ధర్మవరంలో అబివృద్ధి ఎలా చేయాలో చేసి చూపిస్తా**
**-అవినీతి భూదందా కోరులను తరమికొడదాం**
**-ఓటర్లతో బీజేపీ ఉమ్మడిఅసెంబ్లీ అభ్యర్థిసత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం మేజర్ న్యూస్** వెనుకబడిన వర్గానికి చెందిన తనకు ఒక్కఅవకాశం ఇస్తే ధర్మవరంలో అభివృద్ధి ఎలా చేయాలో చేసి చూపించడమే కాకుండా అవినీతి, భూదందాకోరులను తరిమికొడదామని బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 1,2,3,4,5 వార్డులతో పాటు కొత్తపేట రైల్వేస్టేషన్ సర్కిల్ నుంచి కాలేజ్ సర్కిల్ వరకు ప్రచార కార్యక్రమాన్నినిర్వహించారు. ఉదయం 9గంటలకు కాలేజ్ క్రీడామైదానానికి వెళ్లి క్రీడాకారులతో కలిసి వివిధ క్రీడలలోపాల్గొని క్రీడల పట్ల తనకున్న ఆశక్తిని వ్యక్తపరిచారు. వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయా వార్డుల ప్రజలు సత్యకుమార్ కు నీరాజనాలు పలికారు. హారతులు ఇచ్చిస్వాగతాలు పలికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. వార్డుల్లో వృద్ధులు, వికలాంగులు వివిధ వర్గాల వద్దకు నేరగాఆ వెళ్లివారి క్షేమసమాచారలు తెలుసుకుని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భం గా సత్యకుమార్ మాట్లాడుతూ...ఈ ఎన్నికలలో తనను ఆశీర్వదించి గెలిపిస్తే ధర్మవరంలో అభివృద్ధి అం టే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. ధర్మవరంలోని ప్రజలు సున్నితమైన వారిని వారికి తగ్గట్టుగానే ప్రజా పాలన అందించిన ప్రజల మన్ననలు అందించేవిధంగా ప్రయత్నిస్తానన్నారు. ప్రసు వైఎస్ఆర్ కాంగ్రెస్



పాలనలో అటు రాష్ట్రంలో ఇటుధర్మవరంలోనూ అరచకాలు,అవినీతి, కబ్జాలు, దౌర్జన్యాలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఎవరైనా ఏదైనా ప్రశ్నిస్తేదాడులు చేయడం, కేసులు పెట్టి హింసించడమే వీరి పరమావదిగాపెట్టుకున్నారన్నారు. తనకు ఒక్కఅవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవినీతి, భూదందాలకు చెక్పెట్టి రామరాజ్యాన్ని తీసుకువస్తానన్నారు. వచ్చే మే 13న ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి కమలం గుర్తుకు, ఎంపీ అభ్యర్థిసైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ కల్చరల్అసోషియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎల్ నరేంద్రచౌదరి, టీడీపీ, బీజేపీ నాయకులు కమతం కాటమయ్య, గోనుగుంట్ల విజయ్ కుమార్, పణికుమార్, పరిశేసుధాకర్, శీలామూర్తి, పురుషోత్తంగౌడ్,చిం తపులుసు పెద్దన్న, భీమనేని ప్రసాద్నాయుడు, అంబటిసనత్, నాగూరుస్సేన్,జిలకరశీన, రాళ్లపల్లిషరీప్, సాకే ఓబుళేశు, జింకాచంద్ర, గుండాపుల్లయ్య, తలారిచంద్రమోహన్ బాబు, కొత్తపేట ఆది, మాదనసుబ్బయ్య, గోసలశ్రీరాములు, మాధవరెడ్డి, కత్తుఅబ్బా, బీబీ,కత్తులసునీత, ఆత్తరరహీంబాషా, గంగాధర్, పాల్గొన్నారు.

## సత్యకుమార్ గెలుపుతోనే రైతు చేనేతల అభివృద్ధి

**-టిడిపి జిల్లా నాయకులు కొత్తపేట ఆది**



**ధర్మవరం మేజర్ న్యూస్** ఎన్డీఏ ఉమ్మడి బిజెపి ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ గెలుపుతోనే ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని టిడిపి జిల్లా నాయకులు కొత్తపేట ఆది పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ మరియు సత్యకుమార్ ఆదేశాల మేరకు కొత్తపేటలో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట ఆది మాట్లాడుతూ టిడిపి, జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వెనుకబడిన వర్గాలకు చెందిన సత్యకుమార్ గెలిపిస్తే అవినీతి దౌర్జన్యాలు భూ దందాలు రూపుమాపుతారన్నారు. ఇక్కడ ప్రజా ప్రతినిధి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే ఒక్క సత్య కుమార్ తోనే సాధ్యమన్నారు.. ఈ కార్యక్రమంలో మని,రాజశేఖర్,నాగరాజు, పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థి గోనుగుంట్లను గెలిపించండి

**-శ్రేణులు విస్తృతంగా ప్రచారం**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరంలో ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదరించి గెలిపించాలని శ్రేణులు ఓటర్లను కోరారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు ధర్మవరం పట్టణంలోని నేసేపేట, మెయిన్ బజార్ లలో మేమందరమూ పర్యటిస్తూ పెద్దలను, చేనేత ప్రముఖులను,శిల్క్ షాపు యజమానులు కలుస్తూ మద్దతును కోరారు. ధర్మవరం అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ శాసనసభ్యులు శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ ఇండిపెండెంట్ అభ్యర్దిగా పోటి చేయుచున్నారు, కావున మీరందరూ ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గోనుగుంట్ల సూర్యనారాయణ పోటీ చేస్తే మేమందరము సహకరిస్తామని వారు సంపూర్ణ మద్దతు ప్రకటించడం తమకెంతో ఆనందాన్నిస్తోందని అభిమానులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, ప్రధాన కార్యదర్శి దుస్సాకిష్ట, అంబారపు శ్రీనివాసూలు,చిప్పల మల్లికార్జున, జగదీష్, నారాయణ స్వామి యాదవ్, రహీం, గిరిధర్,చెన్నారెడ్డి, సూరి,ప్రకాష్,హరి, బెస్తశివ,వీరన్న,పల్లా గోపాల్ క్రిష్ణ, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



**పరిగి, మేజర్ న్యూస్ :** టిడివి, బిజెపి, జనసేన కూటమి బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పరిగి మండలంలో మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచార హెూరును కొనసాగిస్తున్నారు. ఎండ వేడిని తట్టుకొని పరిగి మండల పరిధిలోని యు బసనపల్లి, బసనపల్లి కాలనీ, దాసరిపల్లి, ఊట్కూరు, అక్కంపల్లి, నేతల పల్లి, గ్రామాలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు అవసరాన్ని వివరిస్తూ రాష్ట్ర భవిష్యత్తును కోరుకునే ప్రతి ఒక్కరు కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిస్తున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రానికి ఎంతో అభివృద్ధి జరుగుతుందని వికలాంగుల వృద్ధుల పెన్షన్ల పెంపుతో పాటు గతంలో అమలు పరిచిన పథకాలను తిరిగి కొనసాగించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి మన ప్రాంతాభివృద్ధి కావాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి వైసీపీ ప్రభుత్వానికి చమర గీతం పాడాలని పిలుపునిచ్చారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు అందుబాటులో హాల్ టికెట్



-ప్రిన్సిపాల్ స్వర్ణలత

**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్** మండల కేంద్రం లోగల మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు సంబంధించిన పరీక్షల యొక్క హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయని ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి ప్రవేశానికి సంబంధించిన ఈ పరీక్ష ఈనెల 21వ తేదీన ఉదయం 10 నుండి 12 గంటల వరకు జరుగుతుందని వారు తెలిపారు. కావున పరీక్షకు హాజరు ఆగు విద్యార్థులు అందరూ కూడా ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. హాల్ టికెట్లను apms.apcfss.in వెబ్సైట్ పొందుపరచడం జరిగిందని, వాటిని విద్యార్థులు డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 21న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష..

**- ప్రిన్సిపాల్ సర్వేశ్వరి**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం లో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఈనెల 21న 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో చేరడానికి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సర్వేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఐదవ తరగతి స్థాయిలో ఉంటుందని ,తెలుగు ఆంగ్ల మాధ్యమాల్లో రాయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే పరీక్షకి హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఆన్లైన్లో పొందవచ్చు అన్నారు. విద్యార్థులు అందరూ పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని ఆమె తెలియజేశారు

## జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రము లోని సాయి నగర్, పాత ఊరు లో ప్రచార కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కంబాలప్ప, జగదీష్, శ్రీనివాసులు, నరసింహ మూర్తి,కుళ్ళాయప్ప, ఈశ్వర్ రెడ్డి, ఎల్లారెడ్డి, ఇమామ్ వలి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి చెరువు లో కాలు జారీ పడి రామలింగప్ప (58) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. చెరువు లో బట్టలు ఉతకడానికి భార్య నర్సమ్మ తో కలిసి ఇద్దరు వెళ్ళారు. అయితే కాలు జారీ పడి రామలింగప్ప నీటిలో గల్లంతయ్యాడు. గమనించిన భార్య నర్సమ్మ గట్టిగా కేకలు వేయడంతో అక్కడే చేపల వేటకు వచ్చిన వారు వచ్చి అతనిని వెలికి తీశారు. అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

# అరాచకాలు తప్ప అభివృద్ధి ఏదీ?

**-పేదల భవిష్యత్తుకు సూపర్ సిక్స్నే ఆధారం**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 5సంవత్సరాల వైకాపా పాలనలో రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి ఎక్కడా అని తెలుగుదేశం పార్టీ పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, హిందూపురం పార్లమెంటు అభ్యర్థి బికే పార్థసారథిలు ప్రశ్నించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వారు మండల పరిధిలోని గౌనివారిపల్లి, శెట్టిమోరంపల్లి, కమ్మలొల్లపల్లి, భగవతంపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారాన్ని చేపట్టడం జరిగింది. వారు గడపగడప కోసం తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలను ఏ విధంగా ఆదుకుంటారో అనే దానిపై ఓటర్లకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి కనబడదని, అడుగడుగునా వారి అరాచక పాలనే కనబడుతుందని అని వారు విమర్శించారు. రాష్ట్రానికి చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి అయిన మరునిమిషమే సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన ఉచితంగా మూడు సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు వ్యవసాయ పెట్టుబడులు, విద్యార్థులకు ఇంట్లో ఎంతమంది వుంటే అంతమందికి రూ.15వేలు, బిసిలకు ఆదరణ, బిసిల రక్షణ చట్టం, మైనార్టీలకు రంజాన్ తోఫాలతో పాటు ఈ వైకాపా రద్దు చేసి అన్ని పతకాలను తిరిగి అందజేస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. గ్రామాలలో నెలకొన్న స్మశాన వాటిక సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవనరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఉత్తమ్రెడ్డి, మాజీ సర్పంచులు నిమ్మలచంద్రశేఖర్, నరేశ్, తిరుపాల్, సుధాకర్రెడ్డి, మాజీ ఎంపిటిసి యువశేఖర్, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్రెడ్డి, రాష్ట్ర వాల్మీకి సంఘ కార్యవర్గ సభ్యుడు బెల్లాల చెరువు చంద్ర, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యాక్షులు నరసింహామూర్తి, పాలసముద్రం మనోహర్, గంగిరెడ్డి, రామాంజినేయరెడ్డి, గంగిరెడ్డి, బొబ్బిలిరామ్మోహన్,



లక్ష్మీపతి, రంగయ్య, రంగనాథం, వృషభదేవుడు, ప్రకాశ్, శీనప్పల రవి, నాగభూషణం, గన్నారెడ్డి, కిశోర్, హరీశ్రెడ్డి, నాగేంద్రతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.



## 60మంది వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలో సుమారు 60 మంది వాలంటీర్లు మూకుమ్మడిగా తమ పదవికి రాజీనామాలు చేయడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో జగనన్న గెలుపు కోసం ప్రయత్నం చేస్తామని తెలిపారు.వాలంటీర్లుగా ప్రజలకు సేవ చేసే అవకాశం సీఎం వైఎస్ జగన్మో హన్ రెడ్డి తమకు కల్పించారు. పార్టీలకు అతీతంగా తమకు కేటాయించిన ఇళ్లలోని ప్రజలకు సేవలందిస్తూ వచ్చాం. దాదాపు 5 సంవత్సరాలుగా కులాలు, పార్టీలు, మతాలకు అతీతంగా సేవలందిం చామన్నారు. తమను ఒక పార్టీకి ఆపాదిస్తూ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం బాధా కరమని, ఈ కారణంగానే తామంతా పదవులకు రాజీనామాలు చేశాం. అయితే ప్రజాసేవకు అవకాశం కల్పించిన జగనన్న కోసం మేము సైతం అండగా ఉంటామంటూ.. మండలానికి చెందిన వాలంటీర్లు తమ పదవికి రాజినామా చేసి జగనన్న గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామన్నారు. పేదలకు మంచి చేస్తున్న జగనన్నను మరోమా రు ఆశీర్వదించాలని కోరుతున్నారు. ఇంటింటా తిరుగుతూ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్‌ని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తామన్నారు.

## సూరన్నకు మద్దతుగా ఉంటాం..



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వివాద రహితుడిగా, ఆపదలో ఉన్న ఎంద రికో అండగా నిలచి, గ్రామాలలో ప్రశాంత వాతావరణ కల్పనకు కృషిచేసి, అభివృద్ధిలో వెనుకబడ్డ ధర్మవరం నియోజకవ ర్గం అభి వృద్ధి, ప్రజా సంక్షేమా నికి అహర్నిశలు పాటుపడిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు పార్టీలక తీతంగా మద్దతుగా ఉంటామంటూ పలు గ్రామాలకు చెందిన ప్రజలు గోనుగుంట్ల వర్గీయులు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మా నాయుని పాల్యం, బసిరెడ్డిపల్లి, ఇరికిరెడ్డిపల్లి, ఆకు తోటపల్లి, గుట్ట కింద పల్లి తదితర గ్రామా లలో ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికలలో గోనుగుంట్ల సూర్యనా రాయణకు మద్దతు ఇవ్వాలని, తద్వారా మండల అభివృద్ధి సంక్షేమం జరుగుతుం దంటూ ప్రచార కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ కార్యక్రమం లో నారాయణస్వామి, దేవేంద్ర, రెడ్డప్ప, లక్ష్మీనారాయణ, బాల భాస్కర, జయకృష్ణ, సురేష్ రెడ్డి, పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకొని సురక్ష జీవనం సాగించండి

మడకశిర మేజర్ న్యూస్ : అగ్నిభద్రతపై విపత్తు స్పందన అగ్నిమాపక సేవ శాఖ అందించే సలహాలు సూచనలు పాటించి విలువ కట్టలేని ప్రాణాలను, విలువై న వస్తువులను సురక్షితంగా కాపాడుకోగలుగుతారని ఆ శాఖ ఎఫ్ఎస్ఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వాల్మీకి కూడలి,రాజీవ్ గాంధీ కూడలిలో అగ్నిప్రమా దాలు సంభవించినప్పుడు అప్రమత్తమై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రత్యక్షంగా ప్రదర్శన చేపట్టి చూపించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఓ విజయకుమార్ మాట్లాడుతూ ఐఎస్ఐ మార్క్ కలిగిన ప్రామాణికమైన విద్యుత్ పరికరాలు మాత్రమే వినియో గదారులు వినియోగించు కోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగితే ఆర్పడానికి ఎల్లవేళలా అందుబాటులో కొంత నీటిని అందుబాటులో నిలువ ఉంచుకోవాలని ఆయన సూచించారు.ప్రమాదాల నివారణకు తమ శాఖ ఆధ్వర్యంలో ఫైర్ ఎవాక్యు యేషన్ డ్రిల్లును క్రమం తప్పకుండా ప్రతి మూడు మాసాలకు ఓసారి చేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ లుతిరుపాల్ , శ్రీకాంత్,డిఓపి గాంధీ ఎఫ్ఎం గంగాధర్, రవి ,రాజేష్, మంజుల, హెచ్ ఎం ఎస్ జగదీష్ ,తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## వైసీపీలోనే వడ్డెరలకు పెద్దపీట : ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబులదేవరచెరువు: మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎస్బిఐ బ్యాంకు సమీపంలో సోమ వారం ఓడిసి మండల వడ్డెర్ల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావే శానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజర య్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ నాడు దివంగత ముఖ్యమం త్రి రాజశేఖర్ రెడ్డి, నేడు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి లు వడ్డెర్లకు రాజకీయంగా పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. చంద్ర బాబు గత 40 సంవత్సరాల నుండి వడ్డెరలనుమాయమాటలు చెప్పే రాజకీయం గా ఉపయోగిం చుకుంటాడే తప్ప వారి పట్ల అంకితభావం లేదని ఆయన ప్రశ్నిం చారు. రాజకీయ ఉనికి కోసం చంద్రబాబు నాయుడు అందర్నీ మోసగిస్తాడని, అలాం టి వ్యక్తి మాటలు నమ్మకుండా వడ్డెర సోదరులు వైకాపాకు ఆదరించి అభిమానించాలని కోరారు. అంత కుముందు వడ్డెర కులస్తులు పలువురు మాట్లాడుతూ వడ్డెర్లు రాజకీయంగా వైకాపా లోనే సముచిత స్థానం కల్పించిందని, వడ్డెర్లం దరూ ఐక్యతగా వైసిపి కి అండగా ఉండడం తోపాటు ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తా మని తమ అభిప్రాయా న్ని వ్యక్తపరిచారు. తెలుగుదేశంలో వడ్డెర్ల కు రాజకీయంగా ఒరి గింది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి ని వీడి,



వైసీపీలో చేరారు. వారికి ఎమ్మె ల్యే వైకాపా కండువా లు కప్పి సాధారంగా ఆహ్వానించారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజు నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీ పీ తుమ్మల పర్వీన్, షామీర్ భాష, సర్పంచ్ గోవిందు, ఎంపిటీసీలు, పులివెందుల మున్సి పల్ చైర్మన్ వర ప్రసాద్, డాక్టర్ బట్టల వెంకటరమణ, వైకాపా నేత బత్తల హరిప్ర సాద్, డి.ఎస్.పి వేణుగోపాల్, నాయకులు పాల్గొన్నారు.

## సరిహద్దు ప్రాంతాల్లో బిజెపి గెలుపునకు కృషి చేయండి

**– గుండుమలను కోరిన తుమకూరు ఎంపీ బసవరాజు**

మడకశిర మేజర్ న్యూస్ : కర్ణాటక లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి తమ గెలుపు కృషి చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామిని (కర్నాటక) తుమకూరు ఎంపీ బసవరాజు కోరారు. సోమవారం పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉంటున్న గుండు మల నివాసంలో తుంకూర్ ఎంపీ బసవరాజు వేచ్చేసిన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస మూర్తి లు కలిసి పుష్పగుచ్చాన్ని అందించి ఆయనను సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిం చారు.ఎంపీ బసవరాజు మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులు వృత్తి, వ్యాపార రీత్యా బంధుత్వం కొనసా గిస్తున్న నేపథ్యంలో సత్ సంబంధాలు సరిహద్దు లు కలిగి ఉన్న నేపథ్యంలో మీరు ప్రచారాన్ని నిర్వహించి సరి హద్దు ప్రాంతాల్లో బిజెపి అభ్యర్థి అయినటువంటి సోమన్న గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కార్యక ర్తలను కోరారు . తుంకూర్ జిల్లా అభివృద్ధి కోసం తాను అనేక పోరాటాలు చేశానని 42 సంవత్సరాల ఏకబిగిన పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ ఆసియా ఖండంలోనే రెండవ ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో వాతావ రణం ఉండాలని గతంలోనూ గుండుమల తిప్పేస్వామి సహకారంతో మాజీ ప్రధాని దేవేగౌడ్ పై గెలవడంలో వారు తోడ్పాటు కూడా ఎంతో సహకరించిందన్నారు. అంతేకాకుం



డా మడకశిర నియోజకవర్గంలో కోడికొండ చెక్‌పోస్ట్ నుండి (కర్నాటక) సిరాకు నిర్మిస్తున్న జాతీయ రహదారి అర్ధాంతరంగా అంటే కర్ణాటక ప్రాంతంలో రహదారి పూర్తి కాలేదని కావున ఆ జాతీయ రహదారిని పూర్తి చేయడానికి మీరు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా చంద్రబావి గేటు నుండి తుంకూర్ వరకు రైల్వే నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని ఆ విషయంలో చర్యలు తీసుకోవాలని కూడా ఆయన కోరారు. సమావేశంలో ఎస్సీ సెల్ తాలుకా అధ్యక్షుడు డాక్టర్ కృష్ణమూర్తి ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, మాజీ సర్పంచ్ చంద్రప్ప , సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెగార్లపల్లి రవి, గ్రామీణ కన్వీనర్ లక్ష్మీనారా యణ , గుడిబండ మండల కన్వీనర్ మద్దనకుంట ప్ప,కల్లుమరి సర్పంచ్ నాగరాజు, తదిత రులు పాల్గొన్నారు.

### రెండు ఇళ్ల గోడల మధ్య ఇరుక్కున్న

## ఏడేళ్ల చిన్నారిని కాపాడిన పోలీసులు

**– ఒకవైపు గోడను తొలగించి చిన్నారిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీసులు , అగ్నిమాపక శాఖ సిబ్బంది సంయుక్తంగా ఏడేళ్ల చిన్నారిని కాపాడారు. ఆవుల తిప్పయ్యపల్లి గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల చిన్నారి అవంతిక ఆడుకుంటూ వేగంగా వెళ్లి వాస్తు కోసం రెండు ఇళ్ల గోడల మధ్య వదులుకున్న చిన్న సందులో ఇరుక్కుపోయిందని... కాపాడమని డయల్ – 100 కు సాయంత్రం 05:15 గంటలకు స్థానికులు సమాచారం చేరవేశారు. తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లక్ష్మీకాంతరెడ్డి తన సిబ్బందితో పాటు తాడిపత్రి అగ్నిమాపక ఇన్స్పెక్టర్ మోహన్ బాబు మరియు ఆయన సిబ్బందితో కలిసి హుటాహుటిన ఆ ప్రాంతానాకి చేరుకున్నారు. కనీసం అర్ధ అడుగు వెడల్పు కూడా లేని ఆ చిన్న సందులో ఇరుక్కుపోయిన అవంతికను కాపాడే ప్రయత్నం చేశారు. స్థానికుల సహాయంతో కడకు ఒకవైపు గోడను తొలగించి చిన్నారిని సురక్షితంగా తల్లిదండ్రులైన గంగరాజు, భాగ్యలక్ష్మిలకు అప్పగిం చడంతో ఆ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రాథమిక చికిత్స నిమిత్తం చిన్నారిని ఆసుపత్రికి పంపారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లక్ష్మీకాంతరెడ్డి, సిబ్బందిని , అగ్నిమాపక శాఖ సిబ్బందిని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అభినందించారు.



# రుద్రంపేటలో దగ్గుపాటికి అపూర్వ స్వాగతం..

- గెలుపు కోసం కాదు.. మెజార్టీ కోసమే మా ప్రయత్నం
- రుద్రంపేట పంచాయతీ రూపు రేఖలు మారుస్తాం..
- ఇంటింటా ప్రచారంలో దగ్గుపాటి ప్రసాద్ కు విశేష ఆదరణ



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలోని రుద్రంపేట పంచాయతీలో టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ కు అపూర్వ స్వాగతం లభించింది. తొలిసారి కాలనీకి వచ్చిన దగ్గుపాటికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిస్తూ, భారీ పూలహారాలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. చాలా చోట్ల ఆయనకు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ... తమకు ఎక్కడికి వెళ్లినా విశేష జనస్పందన కనిపిస్తోందన్నారు. తమ విజయం ఎప్పుడో ఖాయమైందన్నారు. ఈ ఎన్నికలలో తమ ప్రయత్నం గెలుపు కోసం కాదని.. భారీ మెజార్టీ కోసమని పేర్కొన్నారు. కాలనీలో రజకుల సమస్యలు ఎక్కువగా కనిపించాయన్నారు. టీడీపీ హయాంలో దోబీఘాట్లు నిర్మిస్తే.. వాటి నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయాన్నారు. తాము అధికారంలోకి వచ్చాక.. కొత్తగా దోబీఘాట్లు నిర్మిస్తామన్నారు. కాలనీల్లో డ్రైనేజీలు, వీధి లైట్లు వేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. వర్షాలకు సిమెంట్ రోడ్లు కొట్టుకుని పోయాయని.. ఈ పంచాయతీ చూస్తే ఎమ్మెల్యే పాలన ఎంత



అధ్వాన్నంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇలాంటి వ్యక్తులకు మరోసారి అవకాశం ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రజలంతా టీడీపీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని దగ్గుపాటి అన్నారు. తాము అధికారంలోకి రాగానే రుద్రంపేట పంచాయతీ రూపురేఖలు మారుస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, రాష్ట్ర నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, మాజీ మేయర్ స్వరూప, మాజీ ఎంపీపీ శ్రీనివాస రెడ్డి, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, టిడిపి నగర అధ్యక్షుడు మారుతీ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మాజీ కార్పొరేటర్లు రాజా రావు, వడ్డే భవాని, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల నరసింహులు, రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఎస్ఎం భాష, ఉపాధ్యక్షుడు వరుణ్ చౌదరి, కుమార్ నాయుడు, బాలప్ప, వెంకట, గంగవరం అంజి, జూటూరు నాగ, గన్నె రఘురాములు, ఖాసిం, నాగభూషణ, పోతలయ్య, వెంకటరాముడు, శ్రీనివాసులు, ముత్యాలు, టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సైఫుద్దీన్, నెట్టేం బాలకృష్ణ, కొనంకి భక్తవత్సలం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ, ఉప్పర మహేష్, సుజాత, లక్ష్మీదేవి, తిమ్మరాజు, పుల్లన్న, సుధాకర్, లక్ష్మిరెడ్డి, ప్రసాద్, ఉప్పర ఆది, బిజెపి నాయకులు మల్లేశ్వరి, అమర్, జనసేన నాయకుడు శేషాద్రి రుద్రంపేట పంచాయతీ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# గ్రామ స్వరాజ్యం చంద్రబాబుతోనే సాకారం

- గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రచారం

**కదిరి, మేజర్‌న్యూస్ :** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెదేపా అధినేత చంద్రబాబుతోనే సాధ్య మని, పంచాయతీ రాజ్ వ్యవస్థను జగన్మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని కదిరి తెదేపా, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ముత్యాల చెరువు, అల్లీపూర్ తండా, కొండమనాయునిపాళ్యం, వరిగిరెడ్డిపల్లి, కట్లతండాలలో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ఇంటాంటా ప్రచార కార్యక్రమా న్ని కొనసాగించారు. ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామా ల ఓటర్లను ఎమ్మెల్యే అభ్యర్థి కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట గ్రామాలలో ప్రచారానికి వస్తుం డగా పల్లెల వాసులు తరలివచ్చారు. మహిళ లు గ్రామ శివారు ప్రాంతాలల్లోనే హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఇంటాంటికి వెళ్తున్న కందికుం టకు ప్రజలు అదే రీతిలో స్వాగతిస్తూ.. మా అండ..మా నాయకుడి, ఆశయం మీ గెలుపే అం టూ ప్రజలు పేర్కొనడం జరిగింది. ఈ సం దర్భంగానే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గ్రామాల వాసులు కందికుంట దృష్టికి తీసుకురాగా.. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ సమస్యల పరిష్కారం చూపుతామని చెప్పడం జరిగింది. కందికుంట వెంకటప్రసాద్ ప్రచారం నిర్వహిస్తుం డగా గ్రామాలలో పండుగా వాతావరణం నెలకొంది. అనంతరం



ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మాట్లాడు తూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శిం చారు. కార్యక్రమంలో కన్వీనర్ చెన్న కేశవులు, హరి, గంగులప్ప, తిరుపాల్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు. పలువురు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరారు.

# వైద్యుడి వద్ద నగదు స్వాధీనం

- ఆధారాలు లేకుండా నగదు తరలిస్తున్న రూ. 3.08 లక్షల నగదును, కారును సీజ్
- సీజ్ చేసిన నగదును అనంతపురం అర్బన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగింత





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద అక్రమంగా కారులో తరలిస్తున్న నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జనరల్ సర్జరీ విభాగంలో వైద్యుడి గా పనిచేస్తున్న డాక్టర్ శంకర్ నాయక్ తన కారులో నగదును తరలిస్తుండగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్నట్లు వారు వాటిని సీజ్ చేశారు. 50,000 కంటే అధికంగా డబ్బులు తరలిస్తే వాటికి సంబంధించి పూర్తి ఆధారాలు కావాలని పోలీసులు హెచ్చరిస్తున్న నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కొరడ ఝుళిపిస్తున్నామని పోలీసులు తెలియజేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, నగర డి.ఎస్.పి వీర రాఘవరెడ్డి నేతృత్వంలో టూ టౌన్ సీఐ క్రాంతి కుమార్ తన సిబ్బందితో కలిసి సోమవారం నగరంలో దాడులు నిర్వహిం చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా యథేచ్ఛగా నగదు తరలి స్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు నగదును కారును సీజ్ చేశారు. వీటికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో వాటిని సీజ్ చేసినట్లు పోలీసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం రాఘవేంద్ర శివ, సర్వ లైన్స్ టీం బృందాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం మూడు లక్షల ఎనిమిది వేల రూపాయలను సీజ్ చేసినట్లు వారు తెలిపా రు. నగదును ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్టు వెల్లడించారు. ఈ అంశానికి సంబంధించి అతనిపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

# కీలక నేతలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక..

- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత పరిటాల శ్రీరామ్..

**రామగిరి మేజర్ న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసీపీ నుంచి కీలక నేతలు టిడిపిలోకి చేరడం జరిగింది. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల వైస్ ఎంపీపీ సంపత్ కుమార్ ,గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కట్టుబడి సరళ రామాంజి కట్టుబడి రామాంజి సోమవారం వైసీపీకి రాజీనామా చేసి మాజీ మంత్రి పరిటాల సునీత ,పరిటాల శ్రీరామ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత వారికి పార్టీ కండువాను వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పించబడుతుందని పార్టీ విజయానికి కృషి చేయాలని వారికి సూచించారు. మాదాపురం నసనకోట పంచాయతీ నుంచి 15 కుటుంబాల వైకాపా నాయకులు కార్యకర్తలు టిడిపిలో చేరడం జరిగింది మాదాపురం పంచాయతీ పిఆర్ కొట్టాల గ్రామం నుంచి వై విజయకుమార్ వై కళ్యాణ్ కుమార్ వైపోతలయ్య డి రామాంజనేయులు కే వారాధయ్య ఓబులేసు వై జస్వంత్ ఎస్ నరసింహులు వై లింగమయ్య .కేజీ కుంట గ్రామం నుంచి



కుమ్మర వీరాంజనేయులు నసనకోట గ్రామం నుంచి కట్టుబడి శ్రీరాములు కురుబ శివ తదితరులు స్థానిక పంచాయతీ మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరడం జరిగింది.

# ఉమ్మడి ఎన్ డి ఏ అభ్యర్థులను గెలిపించుకుందాం

**-శ్రేణులతో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం**

**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రంలో సైకో పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలనకు నాంది పలకాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జనసేన పార్టీ నూతన కార్యాలయంలో జనసేన,టిడిపి,బిజెపి ఉమ్మడి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో %చీణా% ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్,హిందూపూర్ పార్లమెంట్ కూటమి అభ్యర్థి బి.కే పార్థసారథి,జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సభను ఉద్దేశించి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో సత్య కుమార్ యాదవ్ కు అండగా నిలబడి వారి గెలుపుకు మనమందరం సమిష్టిగా కృషిచేసి కూటమి అభ్యర్థిని గెలిపించి ఈ సైకో పాలనని ప్రాల ద్రోలి ప్రజా పాలనకి నాంది పలకాలని తెలియజేశారు.అలాగే ధర్మవరం ప్రజలకు నేను ఎప్పుడూ అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మద్దతు తెలిపిన చిలకం మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ మీ మద్దతు వలన నేను కచ్చితంగా ధర్మవరం నియోజకవర్గంలో గెలుస్తానని తెలియజేశారు.బి కే పార్థసారథి మాట్లాడుతూ ఈ మూడు పార్టీల కలయిక వల్ల కచ్చితంగా కూటమి ప్రభుత్వం గెలిచి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా చిలకం మధుసూదన్




రెడ్డి శ్రీ సత్య సాయి జిల్లాలో జనసేన పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని రాబోయే కాలంలో ఖచ్చితంగా ఆయనకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు శేఖర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,పురం శెట్టి రవిగుర్రం జయచంద్ర మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి,పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు గొట్లురు జీవి,రేగాటిపల్లి జయరాం రెడ్డి,కార్యనిర్వాహన కమిటీ సభ్యులు కోటికి రామాంజి,పేరూరు శ్రీనివాసులు,బండ్లచంద్రశేఖర్ దాడితోటి కృష్ణయ్య,మోహన్ నాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పునాదులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- ఇంతియాజ్**

**పెనుకొండ, మేజర్ న్యూస :** హైకోర్టు ఉత్తర్వులు డబ్ల్యుపి.నెం.28232 / 2023 అమలు చేయాలి - పేదల ఇల్లు, ఇంటి పునాదులు తొలగించిన వారిపై కోర్టు ధిక్కరణ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలి, నష్టపోయిన మాకు న్యాయం చేయాలని హైకోర్టు పిటిషన్ దారులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ అనంతరం సబ్ కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ పెనుకొండ నగర పంచాయతీ సర్వేనెంబర్ 668 నందు ప్రభుత్వ భూమిలో పక్కా ఇల్లు ఇంటి పునాదులు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. ఉన్నపలంగా స్థానిక తహసిల్దార్ విజయరామరాజు, నగర కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, సీఐ యుగంధర్ తమ సిబ్బంది మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే దౌర్జన్యంగా, అక్రమంగా మా ఇంటి పునాదులు, ఇల్లు కూల్చి పడగొట్టి, ధ్వంసం చేసి, భూస్థాపితం చేశారు. తద్వారా మేము సుమారు 25 లక్షల రూపాయల వరకు నష్టపోయారు. వారిని అడ్డుకొని ఎదిరించి మా పక్కా ఇల్లు, ఇంటి పునాదులు కాపాడుకునేంత శక్తి పేదలకు లేదు. ఇళ్ల తొలగింపులకు ఎవరు ఆదేశించారో రాతపూర్వకంగా ఇవ్వాలని తహసిల్దార్‌ను డిమాండ్ చేశారు. న్యాయస్థానాల ఆదేశాలో, అధికారుల ఆదేశాలు అమలు చేస్తారో చెప్పాలని కోరారు. పేదల ఇల్లు తొలగించి గౌరవ హైకోర్టు ఉత్తర్వులను అవమానపరుస్తూ పాలక ప్రజాప్రతినిధులకు ఊడిగం చేయడానికి ఉన్నారా అనే తహశీల్దార్‌ను ప్రశ్నించారు. మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అయ్యుండి పేదల ఇల్లు తొలగించడం సిగ్గుచేటని విమర్శించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కి ఇవ్వడం జరిగింది. స్పందించిన



తహసిల్దార్ వారం రోజుల్లో రాతపూర్వకంగా సమాధానం ఇస్తానని చెప్పడం జరిగింది. అక్కడే ఉన్న పేదలు ఒక్కసారిగా నష్టపోయిన మాకు నష్టపరిహారం చెల్లించాలని, యధావిధిగా మా ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని గౌరవ హైకోర్టు ఉత్తర్వులు అమలు పరచాలని నినాదాలు చేస్తూ తహశీల్దారుకు శాపనార్థాలు, తిట్ల పురాణం పెట్టారు. అనంతరం అక్కడ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ఇళ్ల తొలగింపులకు పాల్పడిన అధికారులపై కోర్టు ఉత్తర్వుల ధిక్కరణ నిబంధనలు మేరకు చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయాలని వినతి పత్రం ఎఓ కాటం బాబుకి ఇవ్వడం జరిగింది. ఎఓ జరిగిన విషయాన్ని ఫోన్ ద్వారా సబ్ కలెక్టర్‌కు చేర వేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ వారు రేపు ఉదయం 10 గంటలకు సంబంధిత పేదలు, నాయకత్వంతో చర్చిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ సిపిఎం పార్టీ సభ్యులు తిప్పన్న, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు వర్షిని, షబానా, నాగమణి, మంజుల, నరసమ్మ , సౌమ్య మరియు పిటిషన్ దారులు అందరూ పాల్గొన్నారు.

# జనం మెచ్చేలా జగన్ పాలన - మెట్టు గోవిందరెడ్డి



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట గ్రామంలో స్థానిక వైసిపి ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు కలిసి ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయదుర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీకాంత్ రెడ్డి లు ఇంటింటికి ఎన్నికల ప్రచారం కార్యక్రమంను నిర్వహించారు. ప్రజలు గోవిందరెడ్డికి ఘన నీరాజనం పట్టారు. స్థానిక నాయకులు బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే నాయకుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలబడిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రినీ చేసుకునే ఆపశ్యకత ప్రజలందరి పైన ఉందన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం ఇలాగే కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకే ఓటేసి మరోసారి అధికారంలోకి రావాలన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా జగన్మోహన్ రెడ్డి కూడా 3వేలు రూపాయలు పెన్షన్, అమ్మ ఒడి, విద్యా దీవన, వసతి దీవెన, నాడు నేడు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి స్థిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు అన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ బూటకమే తప్ప మరొకటి లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చాడంటే కచ్చితంగా నూటికి నూరు శాతం హామీలు నెరవేరుస్తారు అన్నారు గ్రామం పురవీధుల గుండా రోడ్ షో నిర్వహించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నేత్ర పల్లి కాంట్రాక్టర్స్ క్లాస్ వన్ కాంత రెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి, తాళ్లకేర వీరభద్ర రెడ్డి, గోనబావి ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ భవాని, బేలో సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, కోనాపూర్ ఈశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వన్నప్ప, బేలోడు రామాంజనేయులు, రాజు, మండల ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పార్థునికి ఘన స్వాగతం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి విచ్చేసిన హిందూపురం పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి బికే పార్థసారథికి తేదేపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని డోనివారిపల్లి, చెట్టుమోరంపల్లి, భగవ తంపల్లి, కమ్ములోల్లపల్లిలో ఈ కార్యక్రమం చేపట్టగా ఇంటింటా ప్రచారానికి ఆయన విచ్చేయడంతో కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఈయన కార్యక్రమంలో పాల్గోనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవనరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఉత్తమ్‌రెడ్డి, మాజీ సర్పంచులు నిమ్మలచంద్రశేఖర్, నరేశ్, తిరుపాల్, సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి యువశేఖర్, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర వాల్మీకి సంఘ కార్యవర్గ సభ్యుడు బెల్లాల చెరువు చంద్ర, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యాక్షులు నరసింహమూర్తి, పాలసముద్రం మనోహర్, గంగిరెడ్డి, రామాంజినేయరెడ్డి, గంగిరెడ్డి, బొబ్బిలిరామ్మోహన్, లక్ష్మిపతి, రంగయ్య, రంగనాథం, వృషభదేవుడు, ప్రకాశ్, శీనప్పల రవి, నాగభూషణం, గన్నారెడ్డి, కిశోర్, హరీశ్‌రెడ్డి, నాగేంద్రతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.



## టీడీపీ గెలుపుతోనే అభివృద్ధి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో టీడీపీ ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు నీరుగంటి చంద్ర పిలుపు నిచ్చారు. సోమవారం పట్టణంలో ఇంటింటి కి వెల్లి టీడీపీ కు ఓటు వేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి మళ్ళీ వస్తే అభివృద్ధి కుంటు పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరి, కిష్ట, రామాంజి తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైకాపా ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశారని, రాష్ట్ర అభివృద్ధి తో పాటు విభజన హామీలు అమలు చేయాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో వై మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్, సిపిఎం నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి ప్రతి ఇంటిని సందర్శించి కాంగ్రెస్ పార్టీని ఆదరించి, పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి ఇండియా కూటమితోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీలను సాధించడంలో పది సంవత్సరాలపాటు వైకాపా, తెదేపా పూర్తిగా వైఫల్యం చెందాయని గుర్తు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్ట్, రైల్వే జోన్ లాంటి హామీలను సాధించడంలో ప్రాంతీయ పార్టీలు విఫలం చెందాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లతో నడవాలంటే ఇండియా కూటమికే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, రవికుమార్, వీరాంజనేయులు, మురళి, కాంగ్రెస్ పార్టీ యువనేత నిఖిల్ నాథ్ రెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గోన్నారు.

## రామసాగరం చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోవు సాధారణ ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా సోమవారం బెలుగుప్ప మండలం లోని రామసాగరం చెక్ పోస్ట్ మరియు కళ్యాణదుర్గం చెక్ పోస్ట్ వద్ద ఎఫ్ఎస్‌టి టీమ్ డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ పీర అధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ / ఎంసిసి మండల స్థాయి అధికారి సుబ్బ రాజు, ఈవోఆర్ డి మాధవరెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ మహబూబ్ వలి, వీడియో గ్రాఫర్ రాము తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతకు టూవీలర్ మెకానిజంలో శిక్షణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు టూవీలర్ మెకానిజం (బైక్ రిపేరింగ్) లో నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. యువతకు టూ వీలర్ మెకానిజంలో అధిక నాణ్యత గల సాంకేతికత ఉత్తమ సౌకర్యాలతో శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణలో భాగంగా ప్రతి విద్యార్థికి కస్టమర్లతో వ్యవహరించడం, ఇంగ్లీష్ నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ అందిస్తామన్నారు. వారికి 45 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. జిల్లాకు చెందిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులన్నారు. ఐదవ తరగతి పాస్/ఫెయిల్ అయిన, పదవ తరగతి ఇంటర్మీడియట్ ఐటిఐ పాస్/ఫెయిల్ అయినవారు అర్హులని తెలిపారు. శిక్షణ సమయంలో ప్రతి విద్యార్థికి మధ్యాహ్నం భోజనాన్ని ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థికి ఉచిత టూల్ కిట్ తో పాటు సర్టిఫికెట్ను అందిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. శిక్షణ కేంద్రం చిరునామా ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్డిటి స్టేడియం ఎదుట అనంతపురం లో శిక్షణ ఉంటుందన్నారు. మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు 93905 05952, 77807 52418 కావున నిరుద్యోగ యువకులు ఈ శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకొని ఉపాధి పొందవలసినదిగా కోరడమైనది.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ఎం.కొట్టాల వద్ద జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కదిరి మండలం రాచ వారి పల్లికి చెందిన అశోక్ నాయక్(28) అనే యువకుడు సంఘటనా స్థలంలోని మృతి చెందినట్లు పట్నం ఎస్సై నరసిం హులు తెలిపారు. బాధిత బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అశోక్ నాయక్ ఆదివారం సొంత పనుల నిమిత్తం స్వగ్రామం నుండి ముదిగుబ్బకు ద్విచక్ర వాహనంలో వెళుతున్న సమయంలో ఎం కొట్టాల వద్ద ఎదురుగా వచ్చిన గుర్తు తెలి యని వాహనం ఢీకొ నిందని, ఈ ప్రమాదం లో తలకు తీవ్ర గాయా లు కాగా సంఘటనా స్థలంలో మృతి చెంది నట్లు వారు తెలిపారు. వ్యవసాయ ఆధారంగా జీవనం సాగిస్తున్న అశోక్ నాయక్ గతం లో జెడ్పిటిసి తిరుమల సేవే నాయక్ వాహన డ్రైవర్ గా విధులు నిర్వహించారని, కొంత కాలంగా ధర్మవరం శాసనసభ్యులు ఎన్నికల ప్రచార వాహ నానికి డ్రైవర్గా కొనసాగుతున్నాడని తెలి పారు. మృతుడు అవి వాహితుడు, బాధి తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు.బాధిత కుటుంబాన్ని పరామ ర్శించిన ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడు వెంకట కృష్ణారెడ్డి, సోమవారం సమాచారం అందు కున్న వెంకట కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి..

**- తాడిపత్రి డీఎస్పీ సి.ఎం గంగయ్య**

**- పెద్దపప్పూరు మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని తాడిపత్రి డీఎస్పీ సి.ఎం గంగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో పెద్దపప్పూరు మండలంలోని వివిధ సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించారు. తాడిపత్రి డీఎస్పీ ఆధ్వర్యంలో అమ్మలదిన్నె. కొత్తపల్లి, నారాపురం, ధర్మాపురం, సోమనపల్లి, తిమ్మనచెరువు, పెద్దపప్పూరు గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ గ్రామాలలోని ప్రధాన రహదారులలో మరియు ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగించి ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేటట్లు ప్రజల్లో భరోసా కల్పించారు. అదేవిధంగా ప్రజలతో మీటింగ్ ఏర్పాటు చేసి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని ప్రజలను కోరారు. డీఎస్పీతో పాటు సి.ఐ రోషన్, ఎస్సైలు శరత్చంద్ర, వెంకటేశులు, పాల్గొన్నారు.

## పెద్దపప్పూరు పోలీసు స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్..

జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు తాడిపత్రి డీఎస్పీ సి.ఎం గంగయ్య ఈరోజు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. పెద్దపప్పూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను స్టేషన్ కు పిలిపించి ఎన్నికల వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లకు దిగరాదని సూచించారు. ప్రశాంతంగా జీవించాలని... పాత పంథా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు. రౌడీషీటర్ల కౌన్సెలింగ్ లో సి.ఐ రోషన్, ఎస్సై శరత్చంద్రలు ఉన్నారు.



# వీరాకు ఎన్నికల ప్రచారంలో ప్రజల నీరాజనం

**- నిత్యం ప్రజలతోనే మమేకమవుతున్న.. సింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు**



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** నిరుపేదకు పెత్తందారులకు మధ్య వ్యత్యాసాన్ని గమనించి, కష్టం విలువ తెలిసిన నిరుపేద అయిన తనను రానున్న ఎన్నికలలో ఆశీర్వదించి గెలిపించాలని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, మీ అందరికీ సేవకుడిగా పనిచేస్తూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని శింగనమల వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. గార్లదిన్నె మండలం పరిధిలోని కోటంక, బూదేడు, సంజీవపురం, కృష్ణాపురం గ్రామాలలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ శ్రేణులతో కలసి వీరాంజనేయులు చేపట్టారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమాన్ని అడుగడుగునా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అడ్డుకుంటున్నారని శింగనమల వీరాంజనేయులు అన్నారు. ముందుగా గుంటికింద సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఫాదర్ ఫెర్రర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న చేసిన సంక్షేమం అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలలో "ఫ్యాన్ " గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కరపత్రాలను ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమాన్ని అడుగడుగునా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అడ్డుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో జరిగిన మేలుని ప్రజలు మర్చిపోలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు చేసిన సంక్షేమాన్ని ధైర్యంగా టిడిపి వాళ్లు చెప్పగలరా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలతో పొంతనలేని హామీలు ఇస్తూ ప్రజల్ని మోసం చేసేందుకు వస్తున్నారన్నారు. పొత్తులతో వస్తున్న టీడీపీ కూటమిని ప్రజలు నమ్మరన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలలో భాగంగా ప్రతి సంక్షేమ పథకాన్ని ఇంటి వద్దకే అందించిన జగనన్నకు మరోసారి ముఖ్యమంత్రిగా పట్టం కట్టటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, సుధాకర్ రెడ్డి , కురుబ రామచంద్ర,వైస్ ఎంపీపీ కొంచెం రామ్మోహన్ రెడ్డి, బుదేడు సర్పంచ్ శివ రామాంజనేయులు వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఒన్‌బి పత్రాల కోసం రైతుల అగచాట్లు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పంట రుణాల రెన్యు వల్ సమయం సమీపి స్తున్న సమయంలో సాంకేతిక కారణాలు, భూముల వివరాలు ఫ్రీ హోల్డ్ లో పడ్డాయం టూ రెవెన్యూ అధికా రులు రైతులను కార్యా లయం చుట్టూ తిప్పు కుంటున్నారన్నారు. పంట రుణాల రెన్యు వల్ ఆలస్యమైన బ్యాం కులు అపరాధ రుసుము వేస్తాయం టూ పలు రైతులు ఆవేదన వ్యక్తం చేశా రు. గత వారం రోజు లుగా పొదల సంఖ్యలో రైతులు వన్ బి పత్రాల కోసం అస్థానిక రెవెన్యూ కార్యాలయా ల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న అధికారులు స్పందించడం లేదని రైతులు వాపోయారు. గతంలో పంట రుణా లకు అవసరమైన వన్ బి పత్రాలను సంబం ధిత మీ సేవా కేంద్రాల లో కేవలం ఐదు నిమిషాలలో సంబం ధిత రైతులకు సంబం ధించిన భూమి వివరా లు తెలిపే వన్ బి పత్రాలు లభించేవి అన్నారు. పంట రుణా ల రెండవ సమయంలో బ్యాంకులో తెలిపిన గడువులోగా పత్రాల ను అందించిన పంట రుణాలు సకాలంలో పూర్తి అయ్యేవని ప్రస్తుతం భూమి వివరా లు పడ్డాయని, వాటి వివరాలు పరిశీలించి అందజేస్తామంటూ కాలాయాపన చేస్తున్నారన్నారు. ప్రస్తుతం పంట రుణాల రెన్యువల్ సకాలంలో చేయడానికి అవస రమైన వన్ బి పత్రాలు లభించకపోవడంతో అదనపు భారం మోయాల్సి వస్తుందని వారు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయ కులు తల మునకలై ఉన్నారని తమ గో డు ఎవరికి చెప్పుకోవాలని వారు రోధించారు. ఇప్పటికైనా రైతులకు అవసరమైన వన్ బి పత్రాలను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సాంకేతిక కారణాలు, క్రయవి క్రయాలు, భాగ పరి ష్కారాలు, భూముల రిజిస్ట్రేషన్ తదితరుల కారణాలు, వలన భూముల వివరాలు హోల్డ్ లో పడ్డాయని, దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి వాటిని అందిస్తున్నట్లు తాసిల్దా ర్ సరస్వతి తెలిపారు.

# టీడీపీతోనే యువతకు ఉపాధి సాధ్యం

**- ఎమ్మెల్యే సతీమణి వసుంధర - గ్రామ గ్రామాన బాలయ్య నినాదం - బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : నియోజకవర్గం అభివృద్ధి కోసం హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే సతీమణి వసుంధర పేర్కొన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే యువతకు పరిశ్రమలను తీసుకొచ్చి ఉపాధి అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. సోమవారం మరవకొత్తపల్లి బీసీ, కాలని, మరవకొత్తపల్లి, లక్ష్మీపురం, వెంకటాపురము, వీరాపురం, హుస్సేన్ పురం. అదేపల్లి, పాత చామల పల్లి, సంజీవ రాయని పల్లి చిలమత్తూరు ఎన్నికల ప్రచార నిర్వహించారు. గ్రామ గ్రామాన జై బాలయ్య, జై బాలయ్య అంటూ హారతిలు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాతూ ప్రజలందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజెశారు. లేపాక్షి హబ్ 8,844 ఎకరాల పొలం వృథాగా ఉన్నాయి. వాటిని తీసుకొని అనేక కంపెనీలు తీసుకురావచ్చున్నారు. పెనుకొండ లోని కియా ఫ్యాక్టరీ మన ప్రభుత్వంలోనే ఇది సాధ్యం కావడం జరిగింది అన్నారు. ప్రజలు తమ ఓటునే ఆయుధంగా భావించి మీ అమూల్యమైన రెండు ఓట్లను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, అభ్యర్థి పార్థసారథి గారికి వేయాలని సూచించారు. టీడీపీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి వెంకటాపురం హుస్సేన్ పురం అదే పల్లి గ్రామాల్లో దాదాపుగా 60 కుటుంబాలు ఎమ్మెల్యే సతీమణి వసుంధర ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రచారం లో మహిళలు హరతులు ఇచ్చి బ్రహ్మ రథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేనా, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా ఓటు హక్కును

# వినియోగించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన.,. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** స్వచ్ఛందంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రాయదుర్గం పట్టణంలోని వినాయక సర్కిల్ నుండి ఆర్అండ్‌బి అతిథి గృహం వరకు కొన్ని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా యంత్రాంగం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ప్రసంగిస్తూ అనంతపురం ప్రజలందరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అన్నారు. రాయదుర్గం పట్టణంలోని చెక్ పోస్ట్ లను, పోలింగ్ కేంద్రాలను, పోలీస్ ల్యాండ్ మార్కులను, పోలీస్ బందోబస్తును పరిశీలించారు, నియోజకవర్గంలో అధికారులను నియమించి ఏర్పాట్లను పరిశీలించామని చెప్పారు. ఈనెల 18వ తేదీన అభ్యర్థులు నామినేషన్ వేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఆంధ్ర కర్ణాటక సరిహద్దుల్లో మాలముల గ్రామాలలో ఉండే ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలను సూచించారు. వృద్ధులకు ఓటు హక్కును వినియోగించుకోవడానికి వారి నివాసంతోకి బూతు లెవెల్ ఆఫీసర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు అనంతపురం జిల్లాలో 1 049 మంది ఓటర్లను వినియోగించుకోవడానికి బిఎల్ఓ లకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యాన్ని కాపాడి ఎన్నికల నిబంధనలను ప్రజలు పాటించి వారి స్వచ్ఛమైన ఓటును వినియోగించుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధికారులు జడ్పీ సీఈవో అధికారి,కళ్యాణ్ దుర్గం డిఎస్పి శ్రీనివాసులు, రిటర్నర్ అధికారి కరుణాకుమారి,రాయదుర్గం అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ బాబు, డి హీరేహాల్ సబ్ ఇన్స్పెక్టర్, బొమ్మనహాల సబ్ ఇన్స్పెక్టర్, కనేకల్ సబ్ ఇన్స్పెక్టర్,గుమ్మగట్ట సబ్ ఇన్స్పెక్టర్,రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ కిషోర్,రాయదుర్గం ఎమ్మార్వో చిట్టిబాబు, మున్సిపల్ అధికారులు,ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు, బిఎస్ఎఫ్ కమాండర్లు, పోలీస్ అధికారులు, ప్రజలు, తరితదులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురం గ్రామంలో వాలంటీర్లు రాజీనామా



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని శ్రీరంగాపురం బూదవర్తి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న 8మంది వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను శ్రీరంగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీరాములకు అందజేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లు కృష్ణయ్య, రమేష్, హరికృష్ణ, కృష్ణారెడ్డి, రమేష్, లోకేష్, శర్మాస్ బీ, లలితమ్మ ఉన్నారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా ఉంటూ సేవలందిస్తున్నామని అలాంటి మాపై ప్రతిపక్షం వారు లేని పోని నిందలు వేస్తున్నారని అందువలన వాలంటీర్ పోస్ట్ కు రాజీనామా చేసి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డి, ఎంపీగా శంకర్ నారాయణ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించినట్లు గుంతకల్లు డిఎస్పి జి శివ భాస్కర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు గుంతకల్ డిఎస్పి ఆధ్వర్యంలో మండలంలోని వైరాంపురం గ్రామంలో సోమవారం సాయంత్రం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ప్రతి ఒక్కరు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు వినియోగంపై ఓటర్లకు ఎలాంటి ఒత్తిడి ఇతరత్రా ప్రమేయాలు చోటు చేసుకుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అల్లర్లకు ఆస్కారం లేదని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ సీఐ ఎం. సురేష్ బాబు, ఎస్సై ఎన్ రాఘవేంద్రప్ప, గుంతకల్లు సబ్ డివిజన్ స్పెషల్ పార్టీలు, ఉరవకొండ పోలీసు సిబ్బంది పాల్గోన్నారు.

## అకారణంగా అరెస్టయిన

# రైతులను రక్షించాలి

### రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాపరెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** 11-03-2024న కర్ణాటక రాష్ట్ర హావేరి జిల్లా బ్యాడిగి లోని ఏపీఎంసీ మార్కెట్లో జరిగిన గొడవలో రాయదుర్గం మండలం వడ్రవన్నూరు గ్రామానికి చెందిన నలుగురు రైతులను కర్ణాటక పోలీసులు అకారణంగా అరెస్టు చేయడం దారుణమని రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని వడ్రవన్నూరు గ్రామానికి వెళ్లి అకారణంగా అరెస్టు అయిన రైతుల కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారి పిల్లలది ఎటువంటి తప్పు లేదని, మిర్చి పంటను విక్రయించుకునేందుకు బ్యాడిగి మార్కెట్ కు వెళ్లారని, గొడవ జరిగిన సందర్భంలో వారు ఒక మిర్చి కొనుగోలు దుకాణంలో మిరపను విక్రయించి, తమకు రావాల్సిన నగదు కోసం వేచి ఉన్న సమయంలో ఈ గొడవ జరిగినట్లు రైతులు వారి కుటుంబ సభ్యులు మిత్రులతో తెలపడం జరిగిందన్నారు. అయితే హావేరి జిల్లా బ్యాడిగి పోలీస్ స్టేషన్ అధికారులు క్రైమ్ నెంబర్ 61/2024 లో వెయ్యి మందికి పైగా రైతులను అపరాదులుగా చూపుతూ గొడవ జరిగిన సమయంలో మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతంలో ఉన్నారన్న ఒకే ఒక కారణంతో అమాయకులైన నలుగురు రైతులను అరెస్టు చేసి తీసుకెళ్లడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు బాధాతప్త హృదయాలతో వివరించడం జరిగింది.

అలాగే వారికి పై కేసులో బెయిల్ లభించిన తర్వాత కూడా వారిపై మరో మూడు అక్రమ కేసులు బనాయించడం జరిగిందని బాధతో విలపించారు. అదేవిధంగా బ్యాడిగి లో విక్రయించిన మిరప పంటకు సంబంధించిన సొమ్ము కూడా ఇంకా రావలసి ఉందని ఇంతవరకు ఇవ్వడం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రైతుల తప్పు లేని పక్షంలో ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని, ఈ విషయాన్ని కర్ణాటక హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి వారిపై నమోదు చేయబడిన నాలుగు క్రైం కేసులను హైకోర్టులో క్వాష్ పిటిషన్ ద్వారా కొట్టి వేయించేందుకు ప్రయత్నం చేస్తామని ధైర్యం చెప్పడం జరిగింది. అదేవిధంగా వడ్రవన్నూరుతో పాటు చుట్టుపక్కల గల వివిధ గ్రామాల రైతులు దాదాపు 4 నెలల క్రితం వారు పండించిన మిర్చి పంటను క్వింటాలు 46 వేల రూపాయల నుండి 56,000 రూపాయల వరకు అమ్ముకున్నారు,అలాగే ఈ సారి కూడా కొన్ని క్వింటాళ్ల మిర్చిని విక్రయానికి బ్యాడిగి కి తీసుకెళ్లారు. అయితే మార్చి నెలలో అకస్మాత్తుగా అధిక మొత్తంలో మిర్చి పంట మార్కెట్ కు చేరడంతో ఒక్కసారిగా మిర్చి ధరలు మూడింతలు పడిపోవడం జరిగింది. దీంతో రైతులు నష్టానికి మిర్చి పంటను విక్రయించుకోలేక, తిరిగి పంటను వెనక్కి తీసుకురాలేక, పంటను నిల్వ చేసుకునేందుకు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

కావున ప్రతి మండలంలో కనీసం మూడు లేదా నాలుగు ఏసి గోడౌన్ లను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణ కర్తవ్యంగా ఇప్పటికే రాయదుర్గం కనేకల్ మార్కెట్ యార్డులలో ఉన్న గోడౌన్లను ఏసీ గోడౌన్లుగా మార్చి రైతులు పంటలను నిల్వ చేసుకునేందుకు అనుకూలంగా ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాడిగి మిర్చి విక్రయించినప్పటికీ ఇప్పటివరకు సొమ్ము రాకపోవడంతో ఆందోళన చెందుతున్న రైతులను దృష్టిలో ఉంచుకొని ప్రధాన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు రైతుల సొమ్మును ఇప్పించేందుకు చొరవ చూపాలని రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు.

వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని మిర్చి పంటలు పెట్టి వ్యవసాయమే జీనానాధారంగా బ్రతుకుతున్న రాయదుర్గం అన్నదాతలకు తక్షణ సాయం క్రింద ఎకరాకు లక్ష రూపాయలైనా ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సందర్భంగా వడ్రోన్నూర్ రైతన్నలైన ఎంపీటీసీ అరుణ్, శంకర్ గౌడ, తిప్పేస్వామి, పెద్ద హనుమయ్య, బసప్ప, ఎర్రిస్వామి, నాగరాజు, అంజినయ్య, ప్రభాకర్ నాయుడు, ఉమాపతి, హనుమంత్ రెడ్డి తదితరులు 50మందికి పైగా అన్నదాతలు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపికి

# ఓట్లేసి గెలిపించండి

### సీఎంగా జగన్ ను, ఎమ్మెల్యేగా విశ్వాను గెలిపించండి

**ఇంటింటి ప్రచారంలో మండల వైసీపీ నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక వైఎస్ఆర్సిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్థానిక మారెమ్మ గుడి కాలనీ, ఆర్డిటి కాలనీ, కొత్త కాలనీలలో వైసీపీ పార్టీ తరఫున ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చెప్పిన హామీలన్నీ 99% నెరవేర్చాడని, మరల వచ్చేది వైఎస్ఆర్సిపి ప్రభుత్వమే అని తెలిపి అనంతరం ఇంటింటికి వెళ్లి ఈ ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలు గురించి తెలిపి మరలా ఇలాంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కావాలంటే సీఎంగా జగన్ కు, ఎంపీగా శంకర్నారాయణకు, ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డి కి ఓటేయాలని ప్రజలకు కరపత్రాలు ఇచ్చి ఓట్లు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీటీసీ ఈశ్వర్, పాతన్న, తిమ్మారెడ్డి, కర్ణాకర్, తిప్పు నాయక్, పూలప్రసాద్, సుంక నాయక్, సీనా నాయక్, బొద్దునాయక్, పాలతిప్పే స్వామి, భీమన్న, గాజుల రాము, కమ్మర్ కిష్ట, ఎస్సీ తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో గుమ్మనూరుకు

# జన నీరాజనం

### పూల వర్షం కురిపించిన తెలుగు తమ్ముళ్లు

**జెండా ఎగరేస్తాం.. వార్ వన్ సైడే తేల్చేసిన జయరాం**



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఆ నాయకుడు పర్యటిస్తుంటే గ్రామస్తులు తెలుగు తమ్ముళ్లు పూలు వర్షం కురిపిస్తున్నారు. మా ఇంటి వాడు ఎమ్మెల్యే అవుతున్నాడు అన్న ఆనందంతో జననీరాజనం అందుకుంటున్నాడు గుమ్మనూరు జయరాం. సోమవారం ఆయన పర్యటనలో భాగంగా మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్ డి ఏ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఉన్న ప్రతి ప్రతి తల పై ప్రభుత్వం చేసిన అప్పు లక్షల్లో ఉందని గుర్తు చేశారు. ప్రతినెల అప్పు తెచ్చి సంక్షేమ అందిస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఇలాంటి తరుణంలో కేంద్రంలోనున్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర గ్రూపు రేకులు మారుతాయి అని తెలియజేశారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు ప్రజల ఆశీర్వాదాలు అందజేసి తను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. అంతకుముందు తిమ్మాపురం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ తన తాతలతండ్రులు రాజకీయ నాయకులు కాదని తనకు కూడా నాగలి పట్టి సేద్యం చేయడం తెలుసని మీలో ఒకడిగా పెరిగానని గ్రామ వాతావరణంలో నీలాగే పెరిగానని గ్రామస్తుల హృదయాలను హతుక్కునే విధంగా ప్రసంగించారు. కొందరు గ్రామస్తులు మహిళలు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు అందక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సెల్ అనంతపురం అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, మస్తానప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేశులు, సింగల్ విండో అధ్యక్షుడు మల్లికార్జున, కేసి హరి, డిష్ పుల్లయ్య, నక్క ఓబుల్ పతి, మురళి తదితరులు పాల్గోన్నారు.



# అధికారంలోకొస్తే సదాశివన్ కాలనీ సమస్యలను పరిష్కరించండి..

## - మాజీ మంత్రి పరిటాల సునీతకు సిపిఐ సీనియర్ నాయకులు వెంకటనారాయణ విజ్ఞప్తి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: 13 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని దాదాపు 250 కుటుంబాలు సదాశివన్ కాలనీలో నివాసం ఉంటున్నాయని, అభివృద్ధికి సదాశివనం కాలనీ ఆమడ దూరంలో ఉందని టిడిపి అధికారంలోకొస్తే మా కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీతను సిపిఐ సీనియర్ నాయకులు వెంకటనారాయణ విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీలో సోమవారం సాయంత్రం టిడిపి జయహో బీసీ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పరిటాల సునీత హాజరయ్యారు. ఈ సభ వేదికపై సిపిఐ సీనియర్ నాయకులు వెంకటనారాయణ మాట్లాడుతూ సదాశివన్ కాలనీలో దాదాపు 250 పేద కుటుంబాలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. మా కాలనీకి వచ్చి పోయే రోడ్డు సరిగ్గా లేక చుట్టూ వంకలు ఉండడంతో వర్షాలు వచ్చినప్పుడు రాకపోకలు స్తంభించిపోయి కూలి పనులకు కూడా వెళ్లలేని లేని పరిస్థితిలో నెలకొన్నాయని సునీతమ్మకు వివరించారు. రోడ్డు సక్రమంగా లేక కాలనీ నుంచి సిండికేట్ నగర్, రాచానపల్లి స్కూలుకు వెళ్లేందుకు పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీలోనే స్కూలు ఏర్పాటు చేయాలని సునీతమ్మను కోరారు. వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కాలనీ వాసులకు పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, మా కాలనీలో 250 కుటుంబాలకు టిడిపి అధికారంలోకి వస్తే ఇళ్ళ పట్టాలు ఇచ్చి, కాలనీలో రోడ్డు సౌకర్యాలు కల్పించి, తాగునీరు ఇలాంటి మౌలిక సదుపాయాలు సమస్యలను పరిష్కరించాలని సునీతమ్మను కోరారు. కాలనీ పక్కనే చెక్ డాం ఉందని , రక్షణ గోడ కూడా లేకపోవడంతో పిల్లల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని సునీతమ్మకు వివరించారు. టిడిపికి అధికారంలోకొస్తే సదాశివన్ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలా చేయూత ఇవ్వాలని కోరారు. సునీతమ్మ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వస్తేనే సదాశివ కాలనీ అభివృద్ధికి అన్ని విధాల చేత ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, సదాశివన్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత ప్రయాణం

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం ఉరవకొండ రోడ్డు నందు 129 బూత్ కన్వీనర్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ చేపట్టారు. ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం అందిస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల పొందే సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి వివరించారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15వేలు రూపాయల అందిస్తామన్నారు. అలాగే ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు ఈ సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ అబ్దుల్ రజాక్. కాకడి శర్మాస్. గోవిందు. శ్రీనివాసులు. రంగ ముళ్ళ ఇమామ్ పాల్గొన్నారు.



# మీకు మంచి జరిగి ఉంటేనే ఓటెయ్యండి అని అడిగే నేత జగన్

## - ఓట్లను చీల్చడానికే కాంగ్రెస్ కుట్ర

## - వైకాపా అభ్యర్థి ఈర లక్కప్ప,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి



మడకశిర మేజర్ న్యూస్ : మీకు మంచి జరిగి ఉంటేనే ఓటేయండి అని ధైర్యంగా అడగగలుగుతున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్న విషయాన్ని మీరు గుర్తించాలని వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి,రంగే గౌడు,జడ్పిటిసి అనంతరాజులు పేర్కొన్నారు.సోమవారం నియోజక వర్గం పరిధిలోని రోళ్ళ మండలం లోని రత్నగిరి తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిం చారు .ఈ సందర్భంగా ఈరలక్కప్ప,రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల కు అతీతంగా మీరు ఆలోచన చేసి మీ ఇంటికి మంచి జరిగి ఉంటే ఓటేయండి అని వారు పిలుపిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎంతో మంది నాయకులు ఎన్నికల్లో ప్రచారాలు నిర్వహించి ఉంటారు, కానీ మంచి జరిగి ఉంటేనే ఓటేయండి అన్న ఏకైక నాయకుడు ప్రపంచం లోనే జగన్మో హన్ రెడ్డి ఒక్కడే అని వారు ధీమా వ్యక్తం చేశారు. అందుకే అజెండా లేని పార్టీలు జగన్కు వస్తున్న అభిమానాన్ని చూసి ఓర్వలేక అతనిపై హత్యాయత్నానికి పాల్పడ్డారని దుయ్యబ ట్టారు. మనస్ఫూర్తిగా గుండె మీద చేసుకొని ఆలోచన చేయండి పేదవాడికి న్యాయం చేయడం కోసం పరిత పించే జగన్మోహన్ రెడ్డికి మీరు అండగా నిలవాలని వారు కోరారు.ఏ పార్టీ చేయని సాహసాన్ని జగన్మో హన్ రెడ్డి చేశారు, అది నిరుపేద కూలీకి ఈరోజు మడకశిర టికెట్ ఇచ్చారు. ఆ నమ్మకాన్ని ప్రజలు వమ్ము చేయకుండా గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది . కాబట్టి ఈ రలక్కప్పను అఖండ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నా రు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి శాంతమ్మ ను కూడా గెలిపించాలన్నారు. అవ్వ తాతల కు పెన్షన్ రాకుం డా అడ్డుకున్న దుర్మార్గపు చర్య చంద్రబాబుది అన్నారు. కానీ పేదవా డి గుండె చప్పుడు జగన్మోహన్ రెడ్డి అన్న విషయాన్ని గుర్తుతెరిగి అతనికి అండగా ఉండాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని వారు పిలుపిచ్చారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం ముసుగేసు కొని ప్రజల ముందుకు వస్తుందని మీరు పొరపాటున కాంగ్రెస్కు ఓటు వేస్తే అది టిడిపికి వేసిన విధంగా ఉంటుందన్న విష యాన్ని గుర్తిం చి మీరు వైకాపా అభ్యర్థికే ఓటు వేయాలని వారు కోరారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సాధించేది లేదు ,అలాంటి పార్టీ టిడిపి తో కుమ్మక్కై వైకాపాను ఓడించడానికి కుట్ర పన్నుతు న్నారన్నారు. దీన్ని మీరు గమనించి మేల్కొకపోతే నష్టపోయేది పేదలకు తమ సంక్షేమాన్ని పూర్తిగా పోగొట్టు కోవాల్సిన పరిస్థితి ఏర్పడు తుందన్నారు.వైకాపా ఓట్లను చీల్చడానికి ప్రయత్నిస్తున్నా రు ఇంటికొక ఓటు వేయండి అంటూ ఇంటిలో ఉన్న ఓట్లను కూడా చీల్చడానికి కుట్ర పన్నుతున్నారు. అలాంటి వారి పట్ల మీరు అప్రమత్తంగా ఉండాలన్నా రు.ఒక్క సీటు గెలవనికాంగ్రెస్ ఈ రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తారని అబద్ధాలు చెప్తారు. వాటిని నమ్మి మోసపోకండి అంటూ వారు తీవ్రస్థాయిలో కాంగ్రెస్ పై విరుచుకోబడ్డారు. ఇక్కడ కాంగ్రెస్ ఎన్నికల్లో పంచే డబ్బు కూడా చంద్రబా బు ఇచ్చిందే వాటిని కూడా తీసుకొని వైకాపాకే ఓటు వేయండి అంటూ వారు ఓటర్లకు సూచించారు .ఎట్టి పరిస్థితు ల్లోనూ మడకశిర అభివృద్ధి చెందాలంటే టిడిపి, కాంగ్రెస్లకు ఓట్లు వేయ కుండా సమైక్యంగా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని వారు ఈసందర్భంగా కోరారు. ప్రచారంలో స్థానిక వైపాకా శ్రేణులు పాల్గొన్నారు.

# హిందూపురానికి జగన్ రావాలి.. జగన్ కావాలి

## - అయ్యా జగన్ మా మొర ఆలకించండి

## - ఆమరణ నిరాహార దీక్షలో బెల్లం నరేష్



హిందూపురం మేజర్ న్యూస్:- హిందూపురం అభివృద్ధి చెందాలంటే సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పోటీ చేయాలని కోరుతూ హిందూపురం పట్టణంలో వైసీపీ బి బ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ నివసిస్తున్న ప్రజలు యువత ఆవేదన చెందుతున్నారని, రాబోయే తరంలో మార్పు చూడలేకపోతే హిందూపురం ప్రజలు వలస పోవలసిన పరిస్థితి దాపురించిందని, గత 40 సంవత్సరాలుగా ఒకే పార్టీకి పట్టం కడుతున్న ఎటువంటి మార్పుకు నోచుకోలేని, హిందూపురాన్ని అభివృద్ధి వైపు నడిపించాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డి ఇక్కడ నుండి పోటీ చేయాలని లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష విరమించే ప్రసక్తే లేదని పూరం ప్రజల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తూ దేనికైనా సిద్ధమని చివరికి ప్రాణాన్ని పణంగా పెడతానని ఆయన హెచ్చరిం చారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో హిందూపురం నుండి జగన్మోహన్ రెడ్డి పోటీ చేయాలి,జిల్లా కేంద్రంగా ప్రకటించాలి,మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి లేదా హిందూపురం అభివృద్ధి పై గట్టి మాటి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హిందూపురం ప్రాంత అభివృద్ధిని కోరుతూ ముందుకు వచ్చిన అనేకమంది ప్రజలతో కలిసి వైసిపి బి బ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. అదేవిధంగా స్థానిక అధికార పక్ష పాలకుల నిర్లక్ష్యం, ప్రతిపక్ష నాయకుల అశ్రద్ధ కారణంగా ఇటు జిల్లా కేంద్రం అటు మెడికల్ కళాశాల చే జారిపోయిందని కనీసం ఇప్పటికైనా రెండింటిని చేస్తామని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు, జగన్ రావాలి, జగన్ కావాలి, హిందూపురం నుండి సీఎం జగన్ మోహన్ రెడ్డి పోటీ చేయాలని కోరుతూ సంవత్సరం నుండి పోస్ట్ కార్డు ఉద్యమం, సంతకాల సేకరణ ఉద్యమం చేపడుతున్నప్పటికీ ఏమాత్రం స్పందన లేదన్నారు. అయ్యా జగన్ మామ ఆలకించండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హిందూపురం ప్రాంత అభివృద్ధి కోసం తాను చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం, పోరాటాల విషయం పార్టీ అధిష్టానం దృష్టికి ఇంతవరకు తీసుకు పోలేదని తెలిపారు. హిందూపురం ప్రాంత ప్రజల అభిప్రాయం మేరకు ఆఖరికి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నానని పేర్కొన్నారు. నా దీక్ష కూడా పార్టీ స్పందించుకుంటే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ఘంటా పంతం గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి నాగరాజ్ అసెంబ్లీ ,అభ్యర్థి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బెల్లం నరేష్ కు సంఘీభావం తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, టూ టౌన్ పోలీసులు నిరాహార దీక్ష శిబిరాని చేరుకొని నిరాహార దీక్ష బూనిన వైసిపి బి బ్లాక్ కన్వీనర్ నరేష్ ను సమస్యను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేయరాదని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. సమస్య ఏదైనా ఉంటే ఎన్నికల అనంతరం పరిష్కరించుకోవాలని కోరారు. పోలీసులు,మున్సిపల్ కమిషనర్ సూచన మేరకు స్పందించిన వైసిపి బి బ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్ నిరాహార దీక్ష విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనకు మద్దతుగా అధిక సంఖ్యలో అభిమానులు, మహిళలు, ప్రజలు, నాయకులు పాల్గొనడం జరిగింది.



## గంగలాపురంలో తెదేపా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

కనేకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాయిదుర్గ నియోజకవర్గం లో వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి చేశామని మాజీ మంత్రి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు అన్నారు. ఆయన సోమవారం ఎంపీ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ తో కలిసి గంగలాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక ఒక్కటంటే ఒక్కటి కూడా అభివృద్ధి జరగలేదన్నారు. 268 కోట్లు నిధులు మంజూరు చేయించి 20 కిలోమీటర్ల కాలువ కూడా టిడిపి హయాంలోనూ చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ దురదోత్సవ శాత్తు అధికారం కోల్పోయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినాక ఒక్క అడుగు అంటే ఒక్క అడుగు కూడా అభివృద్ధి ముందుకు సాగలేదు అన్నారు. 4500 కోట్లు నిధులు మంజూరు చేయించి రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చేశామన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ముందుగా గంగలాపురం గ్రామంలోకి ప్రవేశించగానే బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు ప్రతి ఇంట సన్మానిస్తూ హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, మిల్లు చంద్రశేఖర్ గుప్తా, వేలూరి మరియప్ప, శరభన గౌడ, రైతు డిపో చాంద్ భాషా, బిటి రమేష్ బాబు, అనిల్ కుమార్, శంకరన్న, ఉపేంద్ర, బిజెపి మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి..



రాయదుర్గం, మేజర్ న్యూస్ : పట్టణంలో మెట్టు గోవింద రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పాస్టర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం వై.యస్.ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవుల మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది ముఖ్యమంత్రిగా చేసినప్పటికీ క్రైస్తవ సోదరులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారికి అండగా నిలిచిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమేనని అన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఉన్న క్రిస్టియన్ మైనార్టీ సోదరులకు ఎల్లవేళలా తన మద్దతు ఉంటుందని, వారి సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి చేనేత విభాగం నగప్ప, రఘు రాం, అరవ శివప్ప, వైజాగ్ రవి,వైజాగ్ రిభ్కా, కో అప్షన్ మెంబర్ బ్యూలా వైఎస్ఆర్సిపి నాయకులు మరియు, ఎఫ్రేత ప్రేయర్ హౌస్ శ్యామ్యూల్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు నేహమ్య నాగరాజ్, విరేష్ దళితదులు పాల్గొన్నారు

## ఎన్నికల వేళ..లాడ్జిల తనిఖీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో స్థానిక నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని లాడ్జిలను ఎస్సై నాగమధు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. అనుమానాస్పదులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా గట్టి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# వ్యూహం ప్రకారం సీఎం పై దాడి..



డి హీరేహాళ్, మేజర్ న్యూస్ : సీఎం జగన్ మోహన్ రెడ్డి మీద జరిగింది రాయి దాడి కాదని, చాలా పకడ్బందీగా వ్యూహం ప్రకారం, గురిచూసి కొట్టాలని చూశారని సీఎం జగన్ కదలడం వలన గురి తప్పి కన్ను వద్ద తగిలిందని డి హీరేహాళ్ మండలం నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి అన్నారు. దేవుడు దీవెనలు, ప్రజల ఆశీస్సులతోనే సీఎం జగన్ గాయంతో బయటపడ్డారు. అయితే దానిని ఖండించాల్సిన పెద్దలు సంస్కార హీనంగా జగనే దాడి చేయించుకున్నారని మాట్లాడుతున్నారు. జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటివి చేస్తున్నారు. ప్రజా క్షేత్రంలో జగన్ ను ఎదుర్కొనే దమ్ము ధైర్యంలేక టీడీపీ, మిత్ర పక్షాలు. కుటిల కుతంత్ర రాజకీయాలు వెన్నుతో పెట్టిన విద్యా అని తీవ్రంగా ఖండించిన డి హీరేహాళ్ మండల నాయకులు అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, ప్రజల్లో జగన్ కు వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ప్రజా క్షేత్రంలో జగన్ ను ఎదుర్కొనే ధైర్యం దమ్ము లేక టిడిపి మరియు మిత్రపక్షాలు కూటమి ఏర్పడి జెండాలు జతకట్టి పచ్చ గుండాలు చీకటిలో దాడి చేయడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ విధమైన దాడులు ప్రజాస్వామ్యంలో ప్రజలే రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం తెలియజేస్తారని ఆయన హెచ్చరించారు.

# రౌడీ రాజ్యం అంతం చేయడానికే వచ్చా..

### - ఎన్‌డిఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరంలో జరుగుతున్న రాక్షస పాలన, రౌడీ రాజ్యాన్ని అంతం చేయడానికి తాను ఇక్కడ వచ్చినట్లు ధర్మవరం నియోజకవర్గ ఎన్‌డిఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరంలోని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ని సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్, హిందూపురం ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథిలు ఆయన నివాసంలో ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ చిలకం మధుసూదన్ రెడ్డితో కలసి ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి కార్యకర్తల సమా వేశంలో సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి చేస్తున్న అరాచకాలకు ప్రజలు భయపడిపోతు న్నారని, మైనింగ్, ల్యాండ్ మాఫియా, అక్రమ ఇసుక రవాణా, భూ కబ్జాలతో కేతిరెడ్డి కోట్లకు పడగెత్తాడని ఆరోపించా రు. ప్రశ్నించిన ప్రతిపక్షాలని గొంతు నొక్కు తూ పార్టీ మారుతున్న వారిని భయభ్రాం తులకు గురి చేస్తూ అరాచకం సృష్టిస్తున్నా డని చెప్పాడు. అతడి ఆగడాలను అణిచివేయడానికే తాను ధర్మవరంలో కాలు పెట్టానని, ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని, ధర్మవరం ప్రజలు ప్రశాంతంగా జీవించేలా తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. కేతిరెడ్డి చేస్తున్న తాటాకు చప్పుళ్ళకు భయపడవద్దని, ఐక్యంగా పనిచేసి ఎన్నికల్లో విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మవరం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా సత్య కుమార్ యాదవ్ ని ప్రకటించగానే తమ పార్టీ తరఫున పూర్తి మద్దతు తెలియజేశామన్నారు. కేతిరెడ్డి చేస్తున్న అరాచకాలకు అంతమొందించే మొనగాడు సత్య కుమార్ యాదవ్ ధర్మవరానికి రావడం తమ అదృష్టం అన్నారు. టిడిపి బిజెపి జనసేన పార్టీల కార్యకర్తలు తీవ్రంగా శ్రమించి సత్య కుమార్ యాదవ్ ని ఎమ్మెల్యేగా గెలిపించు కుందామని పిలుపునిచ్చారు. గడపగడప కు కమలం గుర్తును తీసుకెళ్లి భారీ మెజారిటీతో విజ యాన్ని అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం తీసుకున్న మా భూములు

# తిరిగి మాకు అప్పగించండి - రైతులు డిమాండ్



హిందూపురం మేజర్ న్యూస్:- హిందూపురం మండల పరిధిలోని కిరికెర గ్రామ పంచాయతీ రెవెన్యూ పొలంలో పరిశ్రమల పేరుతో ఏపీ ఐసీసీ వారు తీసుకున్న తమ భూములు తిరిగి తమకు అప్పగించాలని రైతులు హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిరికెర పంచాయితీ మిట్టమీద పల్లి గ్రామానికి చెందిన రైతులు శ్రీరామ్ రెడ్డి ,రవీంద్రారెడ్డి ,హనుమంత రెడ్డి, గంగ రత్నమ్మ, గోపాల్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,రమేష్ రెడ్డి ,శంకర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ 1975లో అప్పటి ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఏపీ ఐసీసీ వారు తమకు సర్వ హక్కులు గల సర్వే నెంబర్11-1-11-2-12-1-12-2 లో ఉన్న18-46 ఎకరాల సాగు భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. మా ఊరు అభివృద్ధి కోసం మా గ్రామ యువతకు ఉపాధి కలుగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. అయితే కొన్ని సంవత్సరాలపాటు షుగర్ ఫ్యాక్టరీ నిర్వహించారు. అనంతరం తిరిగి వచ్చిన ప్రభుత్వం ఫ్యాక్టరీ నష్టాల బాటలో ఉందన్న కారణంతో ఆ భూమిని కండసార కంపెనీ వారికి విక్రయించారు తిరిగి వారు హైబ్రిడ్ గ్రీన్స్ కంపెనీ వారికి విక్రయించారు. వీరు ఆ స్థలములో( ఇంటి స్థలాల అమ్మకాలు కోసం) లేఔట్లు వేసి విక్రయించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయం తాము వ్యతిరేకిస్తూ కోర్టుకు కూడా వెళ్లడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఈ వివాదం కోర్టు లో ఉందని అయితే వారు యధావిధిగా పనులు నిర్వహిస్తున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తాము విక్రయించిన భూములు తిరిగి తమకు అప్పగించాలని కోరారు.

## కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో

# డయాలసిస్ పరికరాలు, సేవలు మరింత పెంచాలి

కదిరి, మేజర్ న్యూస్ :
పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు డయాలసిస్ చేసుకోవడానికి పరికరాలు లేకపోవడం వల్ల చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, పరికరాలను వైద్య సేవలను పెంచా లని అఖిల భారత చిరంజీవి యువత, రామ్ చరణ్ యువ ఫౌండేషన్ కుటాల లక్ష్మన్న ఆస్పత్రి సుప రిండెంట్ హుస్సేన్ భాషను కోరారు. కదిరి పరిసర 10 మండలా లకు కలిపి కదిరి



ప్రభు త్వ ఏరియా హాస్పిటల్ మాత్రమే సర్వజనా సుపత్రి ఉందన్నారు. ఈ హాస్పిటల్ కి నిత్యం వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు అందులో డయాలసిస్ చేసుకొనే వారు కూడా అధిక సంఖ్యలో ఉం డటం వారికి ఒక్కొక్క సందర్భంలో ఒక నెల రోజుల పైబడి అవ్వ డం వల్ల కిడ్నీ రోగులు అనంతపురం , తిరు పతి వంటి నగరాలకు వెళుతున్నారు. పెద్ద మొత్తంలో ఖర్చు రావడం వల్ల తీవ్రమైన అవస్థలు పడుతు న్నారు. డయాలసిస్ పరికరాలను, వైద్యులను, గదులను పెంచి కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వస్తున్న కిడ్నీ సంబంధిత సమ స్యతో బాధ పడుతున్న వారి సమస్యను సాధ్యం అయినంత తొందరగా పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర,చంద్ర శేఖర్ తనకంటి,సోము శేఖర్,కృష్ణ కాంత్ , చక్రి ,మధు,అరవింద్ ,కార్తిక్ తదితర టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమార్కులు అవినీతిపరులు ఎవరో మీరే తేల్చండి..

- నాపై ఒక్క కేసు చూపిన ఎన్నికల బరి నుంచి తప్పుకుంటా...
- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో గుంతకల్లు ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజక వర్గంలో ఎవరు అక్రమార్కులో అవినీతిపరులో గుర్తించాలని... నాపైన ఆలూరు నియోజకవర్గంలో ఎక్కడైనా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, కేసులు చూపిస్తే పోటీ కూడా చేయను అంటూ గుంతకల్లు నియోజక వర్గం ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం సంచలన వ్యాఖ్యలు చేశారు. పట్టణంలోని కన్య కా పరమేశ్వరి ఆలయంలోని కల్యాణ వేదికలో సోమ వారం రాత్రి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళ నం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ తనపై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఆ దుష్ప్ర చారంలో వాస్తవాలు ఏమిటో మీరే ఆలూరు నియోజకవర్గంలో మీరే విచారించు కోండంటూ తెలిపారు. నాపై అక్కడ ఏ ఒక్క కేసు నమోదు కాలేదన్నారు. నాపైన మీకు నమ్మకం లేదంటే పోటీ కూడా చేయనన్నారు. మీ వ్యాపారాలు సవ్యంగా చేసుకునేందుకు ఎంతవరకైనా నేను అండగా ఉంటానన్నారు. ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో కూడా మీకు నేను



అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇదే ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఇసుక, ఎర్రమట్టి దం దాలు చేయలేదా... అని ప్రశ్నించారు. ఇలా ఎన్నో అక్రమాలకు నేను అడ్డు తగులు తానని తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైనవ న్నారు. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి నరేంద్రమోడీ పీఎం అవుతారని, ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబునాయుడు సీఎం అవుతారని, మీరు ఆశీర్వదిస్తే నేను ఎమ్మెల్యేగా గెలిచి మీకు అండగా ఉంటా నన్నారు. నియోజకవర్గంలో తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు వేసి అభివృద్ధి ఏమిటో చూపిస్తానని ఆయన తెలిపారు. కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కిరణ్ గౌడ్, టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిం దు, మాజీ జడ్పీటీసీ దాసరి లక్ష్మికాంతమ్మ, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకరౌచౌదరి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు బొల్లు శ్రీనివాసరెడ్డి, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్న గారి కుమార్, మండల కన్వీనర్ ముసలి రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, నాయకులు నారాయణ స్వామి, పీఆర్కే బాబు, ఆర్ఆర్ రమేష్, శ్రీనివాసులు, చంద్ర పాల్గొన్నారు.

# గుంతకల్లు టిడిపిలోకి వలసల వెల్లువ..

- ఎన్డీఏ అభ్యర్థి గుమ్మనూరు జయరాం సమక్షంలో 100 కుటుంబాలు చేరిక..
- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన జయరాం...

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గంలో టిడిపిలోకి వలసలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలోని అంబేద్కర్ కాలనీ, నారాయణస్వామివీధి(సంతమార్కెట్)లో వంద కుటుంబాలు సోమవారం రాత్రి గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం సమక్షంలో టీడీపీలోకి చేరాయి. ముందుగా 44వ జాతీయ రహదారిలో 4వ వార్డు ఇంఛార్జ్ రవి ఆధ్వర్యంలో గజమాలతో ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ కాలనీలోని 60 కుటుంబాలు, నారాయణస్వామి వీధిలో ఎర్రిస్వామి ఆధ్వర్యంలో 40 కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు ఈశ్వర్ టీడీపీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. అనంతరం నియోజకవర్గంను అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామన్నారు. ప్రజ లకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, గుంతకల్లు, గుత్తి మార్కెట్ యార్డుల మాజీ చైర్మన్లు బండారు ఆనం ద్, ప్రభాకరౌచౌదరి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, విభిన్న ప్రతి భావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, సీనియర్ నాయకులు కేసీ హరి, ఆర్ఆర్ రమేష్, ముసలి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

